# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

గురువారం 17, ఆగస్టు 2023 | 16 పేజీలు


## దళిత బంధు లబ్ధిదారులు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా మార్గదర్శనం చేయాలి




2వ పేజీలో...



# అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి.. చర్యలు

**సన్న బియ్యం సరఫరాకు సన్నాహాలు**

**వేలాది మంది చిన్నారులకు కలగనున్న ప్రయోజనం**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కేంద్రాలకు సైతం సన్న బియ్యం పంపిణీ చేసే యోచనకు పాలకులు సన్నాహాలు చేస్తున్నారు. కేంద్రాలను మరింత బలోపేతం చేసేందుకు గాను ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగానే మరో అడుగు ముందుకేసి అంగన్‌వాడీ కేంద్రాలకు సన్నబియ్యం సరఫరా చేసి చిన్నారుల సంక్షేమానికి కార్యచరణ ప్రణాళికను రూపొందిస్తున్నారు. ఆట పాటలతో విద్యాభోదన చేస్తున్నారు. ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తున్నారు. గత కొంత కాలంగా దొడ్డు బియ్యం తినలేక చిన్నారులు ఇబ్బందులు పడుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అందించేందుకు సన్న బియ్యం సరఫరా చేస్తుంది.

2వ పేజీలో...



# రెండు నెలల్లో పెండింగ్ బకాయిలు క్లియర్ చేసేలా కృషి చేస్తాం

2 లో..

**రాష్ట్ర హ్యాండ్లుమ్ టెక్స్టైల్ డైరెక్టర్ అలగు వర్షిణి**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ బలోపేతానికి కార్మికులకు అసాములకు అనేక విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర అండ్ డైరెక్టర్ అలుగు వర్షిణి పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర హ్యాండ్లూమ్, టెక్స్టైల్ డైరెక్టర్ అలుగు వర్షిణి సిరిసిల్లలో పర్యటించి బతుకమ్మ చీరల ఉత్పత్తిని నెహ్రూనగర్, వెంకట్రావు నగర్ పరిశీలించారు. బతుకమ్మ చీరల ఉత్పత్తిలో నిమగ్నమైన కార్మికులతో మాట్లాడారు.

# నిర్దేశిత నమూనాల్లో ధరణి దరఖాస్తులు సమర్పించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**మీ సేవ కేంద్రాల నిర్వహకులతో పలు అంశాలపై సమీక్ష**




2 లో..

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** నిర్దేశిత నూమానాల్లో ధరణి దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ధరణి సమస్యలపై ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసే సమయంలో పాటించాల్సిన విధి, విధానాలపై మీ సేవ నిర్వాహకులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్‌తో కలిసి సమీక్షించారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 4వేల ధరని దరఖాస్తులు ఆన్‌లైన్‌లో పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని ప్రభుత్వ మార్గ దర్శకాల ప్రకారం పరిష్కరించే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.



2లో...

# రాబోయే కాలంలో కరీంనగర్‌ను గొప్పగా తీర్చిదిద్దుతాం

- మరోసారి ఆశీర్వదించండి, మరింత గొప్పగా అభివృద్ధి చేసి చూపిస్తా
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి గంగుల

# రెండు నెలల్లో పెండింగ్ బకాయిలు క్లియర్ చేసేలా కృషి చేస్తాం






మొదటి పేజీ తరువాయి..

అనంతరం షాదీఖానాలో నిర్వహించిన సమావేశంలో అలగు వర్షిణి మాట్లాడుతూ ప్రభుత్వం అనేక ఆర్డర్లలో అన్ని విధాలుగా సహకరిస్తున్న ఎదగాలన్న సకల్పం కార్మికులు అసాములకు ఉండాలన్నారు. మూస ధోరణిలో కాకుండా ట్రెండ్ దృష్టిలో పెట్టుకొని ప్రొడక్ట డైవర్ ఫికేషన్ మార్కెటింగ్‌కు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. యార్న్, ఫ్యాబ్రిక్ అపెరల్ విభాగాలలో కూడ రాణించాలని చెప్పారు. బిజినెస్ పెంచుకోవాలన్నారు. హైదరాబాద్‌లో లంగా కొరత ఉందని పలువురు మహిళలు కూడా ఆవిషయాన్ని తన దృష్టికి పలు సందర్భాలలో తీసుకువచ్చారని అన్నారు.క్వాలిటి లంగాను సిరిసిల్లలో తయారు చేస్తే తాము కొనుగోలు చేస్తామని అన్నారు. పొచంపల్లి మాదిరి ఇక్కడి వస్త్ర పరిశ్రమను క్షేత్ర అధ్యయనం చేసేందుకు సహకారం అందిస్తామని అన్నారు. 2022 సంవత్సరం మిగిలిన బతుకమ్మ చీరలో క్వాలిటి ఉన్న వస్త్రాన్ని కొనుగోలు చేస్తామని అన్నారు. రెండు నెలల్లో బకాయిలు క్లియర్ చేసేలా కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో టిపిటిడిసి చైర్మన్ గూడూరి ప్రవీణ్, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, వరంగల్ ఆర్‌డిడి అశోక్, ఏడి సాగర్ మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ,వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు లబ్ధిదారులు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా మార్గదర్శనం చేయాలి

మొదటి పేజీ తరువాయి..

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి**




**కరీంనగర్ ప్రభాతవార్త:** దళిత బంధు లబ్ధిదారులు మంచి పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా డిక్కీ బాధ్యతగా మార్గదర్శనం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ ఆడిటోరియంలో డిక్కీ ఆధ్వర్యంలో టి.ఇగ్నైట్ 2.0 ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్సీ, ఎస్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్సీ, ఎస్టీ యువతలకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వ్యాపార అభివృద్ధికి కరీంనగర్ సరైన ప్రదేశం అని, జిల్లాలో 18 వేలకు పైగా దళిత బంధు పథకం ద్వారా లబ్ధి పొందిన డైయిరీ, సెంట్రింగ్, ఫోటో స్టూడియో, కిరాణం తదితర యూనిట్ల లబ్ధిదారులను విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా మార్గ నిర్దేశం చేయవలసిన బాధ్యత డిక్కీ తిసుకోవాలని అన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ మాట్లాడుతూ.. దళితుల జీవితాల్లో వెలుగులు నింపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దళితబంధు పథకం అమలు చేస్తున్నారని అన్నారు. డిక్కీ నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో పాల్గొని తమ తెలివితేటలతో వ్యాపారాన్ని బాగా నడిపి మంచి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని అన్నారు. డిక్కీ రాష్ట్ర ప్రెసిడెంట్ దాసరి అరుణ మాట్లాడుతూ.. దళితుల అభ్యున్నతే ధ్యేయంగా డిక్కీ పనిచేస్తుందని అన్నారు. 2013 తర్వాత మళ్లీ 2023లో ఎస్సీ, ఎస్టీ యువతకు సెప్టెంబర్ మాసం రెండో వారంలో హైదరాబాదులో ఎన్ఐఎంఎస్ఎంఈలో 21 రోజులపాటు కంప్రెహెన్సివ్ ఎంటర్‌ప్రైనర్స్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్‌ను డిక్కీ ఆధ్వరనయంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఉమ్మడి జిల్లాల్లో అవగాహన సదస్సులు డిక్కీ నిర్వహిస్తుందన్నారు. డిక్కీ చేసే సేవలు, అన్ని ప్రభుత్వ పథకాలను ఏ విధంగా ఉపయోగించుకోవాలో ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ నవీన్‌కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి నాగార్జున, జడ్పీ సీఈఒ పవన్‌కుమార్, డిక్కీ కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలు శాఖ శైలజ, డిక్కీ అడ్మిన్ పరమేష్‌ల మూల, దాసరి నారాయణ, స్టేట్ కోఆర్డినేటర్ ఎం.అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# రాబోయే కాలంలో కరీంనగర్‌ను గొప్పగా తీర్చిదిద్దుతాం

మొదటి పేజీ తరువాయి..



**కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:** ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజయాలను కట్టబెట్టిన కరీంనగర్ నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా, అభివృద్ధి చేస్తున్నామని, మరోసారి ఆశీర్వాదమిస్తే మరింత గొప్పగా అభివృద్ధి చేసి చూపిస్తానని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కొత్తపల్లి మండలం చింతకుంట గ్రామంలో బుధవారం పర్యటించిన మంత్రి గంగుల కమలాకర్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. మొదట చింతకుంట రేణుక ఎల్లమ్మ ఆలయానికి చేరుకున్న మంత్రి గంగుల, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.10లక్షలు కేటాయించారు. అక్కడి నుండి శాంతి నగర్‌కు చేరుకున్న మంత్రి గంగుల కమలాకర్‌కు స్థానిక ఎంపీటీసీ భూక్యా తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో బంజారా మహిళలు ఘన స్వాగతం పలికారు. వారితో డప్పుచప్పుళ్ల మధ్య సంత్ సేవాలాల్ ఆలయం వద్దకు చేరుకుని రూ.10 లక్షల నిధులతో నూతనంగా నిర్మించనున్న సంత్ సేవాలాల్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అక్కడి నుండి సంత్ సేవాలాల్ ఆలయానికి చేరుకున్న మంత్రి గంగుల మేరిమా యాడి వతాకావిష్కరణ చేసి, భోగ్ భండార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మేరి మా యాడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంత్ సేవా లాల్‌ను దర్శించుకున్నారు. సంత్ సేవాలాల్ ఆలయ అభివృద్ధి కోసం గతంలోనే రూ.5లక్షలు మంజూరు చేశామన్నారు. బంజారా బిడ్డలకు దైవభక్తి ఎక్కువని, మేరీ మా యాడి కృపా కటాక్షాలతో సమస్త జనులు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అన్ని మతాలను గౌరవించుకుందామన్న మంత్రి గంగుల సంత్ సేవాలాల్ ఆలయ అభివృద్ధి కోసం సహాయసహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. బంజారా బిడ్డలకు తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. అనంతరం చింతకుంట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చేరుకున్న మంత్రి గంగుల మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా సుమారు 31,80లక్షలతో చేపట్టిన కాంపౌండ్ వాల్, టాయిలెట్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం రూ.5లక్షలతో నిర్మించనున్న మైనార్టీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్, జడ్పీటీసీ పిట్టల కరుణ, రవీందర్, ఏఎంసి చైర్మన్ రెడ్డవేన మధు, ఎంపీటీసీ భూక్యా తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత నమూనాల్లో ధరణి దరఖాస్తులు సమర్పించాలి

మొదటి పేజీ తరువాయి..

ధరణి దరఖాస్తులు నమోదు చేసే సమయంలో నిర్దేశిత మాడ్యూల్స్ కాకుండా ఇతర మాడ్యూల్‌లలో దరఖాస్తు చేయడం వల్ల చాలా సమస్యలు పరిష్కరించడానికి వీలు ఉండటం లేదని, మీ సేవ కేంద్ర నిర్వాహకులు ధరణి సమస్యలను సరైన మాడ్యూల్‌లలో దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. ధరని సమస్యల దరఖాస్తుల సమర్పణ సమయంలో సందేహాలు వస్తే వాటి పరిష్కారం కోసం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ధరణి సహాయ కేంద్రం ఏర్పాటు చేశామని, ప్రభుత్వ పని దినాలలో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు సహాయ కేంద్రం పని చేస్తుందని, దరఖాస్తుల నమోదుపై సందేహాలు ఉన్న వారు ధరణి సహాయం కేంద్రం నెంబర్ 7995070677 నందు పని వేళల్లో సంప్రదించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఈడిఎం కవిత, మీ సేవ కేంద్ర నిర్వాహకులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.



# అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

బాల బాలికలకు, గర్భిణీలకు పౌష్టికాహారాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో భారత ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల వ్యవస్థను ప్రవేశపెట్టింది. కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బందికి కేంద్ర ప్రభుత్వం కొంత వాటా, రాష్ట్ర ప్రభుత్వం కొంత వాటా కలిపి వేతనాలు చెల్లిస్తున్నారు. పిల్లలకు అందించే పౌష్టికాహారం కూడా రెండు ప్రభుత్వాల భాగస్వామ్యంతో అమలు చేస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి పాలకులు వినూత్న మార్పులకు శ్రీకారం చుడుతున్నారు. కొత్త కొత్త పథకాలను అమలు చేస్తూ కేంద్రాల అభివృద్ధికి పాటుపడుతున్నారు. ఆరు సంవత్సరాల్లోపు వయస్సు గల పిల్లలకు, గర్భిణీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సంరక్షణ చర్యలను తీసుకుంటున్నారు. పోషకాహార లోపంపై దృష్టిసారించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకుంటున్నారు. ఆరోగ్య, పోషకాహార విద్యపై ప్రత్యేక దృష్టిసారిస్తారు. కుటుంబ నియంత్రణ, పిల్లల శారీరక పెరుగుదల, అభివృద్ధి, సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ అంగన్‌వాడీ కేంద్రాల ప్రాధాన్యతను తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో అంగన్‌వాడీ కేంద్రాలకు సైతం సన్నబియ్యం పంపిణీ చేసే యోచనకు పాలకులు సన్నాహాలు చేస్తున్నారు. కేంద్రాలను మరింత బలోపేతం చేసేందుకు గాను ప్రభుత్వం చర్యలు చేపట్టి ంది. అందులో భాగంగానే మరో అడుగు ముందుకేసి అంగన్‌వాడీ కేంద్రాలకు సన్నబియ్యం సరఫరా చేసి చిన్నారుల సంక్షేమానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నారు. ఆట పాటలతో విద్యాభోదన చేస్తున్నారు. ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తున్నారు. గత కొంత కాలంగా దొడ్డు బియ్యం తినలేక చిన్నారులు ఇబ్బందులు పడుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అందించేందుకు సన్న బియ్యం సరఫరా చేస్తుంది. ఎస్సీ, ఎస్టీ, బీసి బాలుర, బాలికల వసతి గృహాలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నారు. సంక్షేమ గురుకులాలైన ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ గురుకుల పాఠశాలలకు, మోడల్ స్కూళ్లకు సైతం సన్న బియ్యం అందించడంతో విద్యార్థులకు చక్కటి భోజనం అందుతుంది. 2015 సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వం సన్నబియ్యం సరఫరాకు శ్రీకారం చుట్టింది. గత 8 సంవత్సరాలుగా సన్న బియ్యం అందిస్తున్న నేపధ్యంలో అంగన్‌వాడీ కేంద్రాలకు సైతం సన్న బియ్యం అందించాలనే మంచి సంకల్పంతో ప్రభుత్వం, అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

# ఏజెన్సీలు, ట్రావెల్స్‌లపై పోలీసుల ఆకస్మిక తనిఖీలు

**-నకిలీ ఏజెన్సీలను నమ్మిమోసపోవద్దు**
**-డీఎస్పీ రవీందర్‌రెడ్డి**

కోరుట్ల, ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఏజెన్సీలు, ట్రావెల్స్ తనిఖీల్లో భాగంగా పట్టణంలోని 5ట్రావెల్స్‌లు, 10 ఏజెన్సీలపై డీఎస్పీ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై కిరణ్‌కుమార్‌లు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో సుమారు 22పాసుపోర్టులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ విదేశాల్లో ఉద్యోగాల కోసం వెళ్లే వారు నకిలీ ఏజెన్సీలను ఆశ్రయించి మోసపోవద్దని, ప్రభుత్వ అనుమతి ఉన్న ఏజెన్సీలనే సంప్రదించాలన్నారు. విదేశాల్లో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసే ఏజెన్సీలు, ట్రావెల్స్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలను మోసం చేసే ట్రావెల్స్, ఏజెన్సీలను సీజ్ చేయడంతో పాటూ సంబంధిత వ్యక్తులపై



పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై కిరణ్‌కుమార్‌లతో పాటూ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కెసిఆర్‌కు రుణపడి ఉంటాం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



బిడి కార్మికులతోనే పెన్షన్ వ్యవస్థ ఆగిపోతుందని టెకెదార్లు అందరూ అనుకొన్నారని వారి కష్టాన్ని గుర్తించిన సిఎం కెసిఆర్ టెకెదార్లకు పెన్షన్ ఇవ్వడం హర్షించదగిందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి,రాష్ట్ర బిడి కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు రూప్‌సింగ్ అన్నారు.బుధవారం జగిత్యాలలోని మోతె రోడ్డులోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో టెకె దార్లతో నిర్వహించిన సమావేశంలో రూప్ సింగ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రూప్‌సింగ్ మాట్లాడుతూ మనసున్న మారాజు సిఎం కెసిఆర్ అని బిడి కార్మికుల శ్రమను గుర్తించి పెన్షన్ ఇచ్చాడన్నారు.బిడి కార్మికుల కంటే ఎక్కువగా బాధ్యతలను నిర్వర్తిస్తున్న టెకెదార్ల సమస్యలను గుర్తించిన సిఎం కెసిఆర్ పెన్షన్ అమలు చేయడం గొప్ప మానవతావాదిగా నిలిచిపో తాడన్నారు. టెకెదార్ల పెన్షన్ అమలు చేయడంలో కృషి చేసిన ఎమ్మెల్సీ కవిత,స్థానిక ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,బిఆర్టీయు రాష్ట్ర అధ్యక్షులు మంచె నర్సింహులుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టెకెదార్ల సంఘం నాయకులు తీగెల వెంకన్న,క్యాస మల్లారెడ్డి,ఆరె రవీందర్, ఎనుగందుల నారాయణ,బొమ్మకంటి ధర్మపురి, గాజుల లక్ష్మీపతి,సట్ల రవీందర్,తోపాటు పలువురు ఉన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన మెప్మా సిబ్బంది

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం మెప్మా ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా సూపరింటెండెంట్,సీనియర్ అసిస్టెంట్,జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్ స్థాయిల్లో పేస్కేల్ వర్తింపజేస్తూ జీవో ఎంఎస్ నం.157 పురపాలక శాఖ ఈనెల 11న జారీ చేసినందుకు గాను జగిత్యాల జిల్లా మెప్మా సిబ్బంది జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాస్‌గౌడ్,డిఎంసి సునీత,మిగితా టౌన్ మిషన్ కో ఆర్డినేటర్లు,కమ్యూనిటీ ఆర్గనైజర్లు డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## వేములవాడలో బిజెపి జెండా ఎగరడం ఖాయం

చందుర్తి, ప్రభాతవార్త.



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వేములవాడ నియోజక వర్గంలో బిజెపి జెండా ఎగరడం ఖాయమని పార్టీ వేములవాడ అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య అన్నారు. చందుర్తి మండలం మూడపెల్లి గ్రామంలో కోరుట్ల, వేములవాడ మెయిన్ రోడ్డు పక్కన వెంకటేశ్వర టెంపుల్ ఆవరణలో టిఫిన్ బైఠక్ పేరుతో కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్, అల్లాడి రమేష్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, నాయకులు నంద్యాడపు వెంకటేష్, పొంచెట్టి రాకేష్, పెరుక గంగరాజు, చింతకుంట గంగాధర్, పెరిక రంజిత్, చిర్రం తిరుపతి, చింతకుంట సాగర్, కోల కృష్ణ స్వామి, ముస్కాం శ్రీనివాస్, నక్క మల్లేశం తదితరులున్నారు.

## ప్లబింగ్ ఎలక్ట్రిషన్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

పెగడపల్లి, ప్రభాతవార్త :



ప్లబింగ్ ఎలక్ట్రిషన్ మండల నూతన కార్యవర్గంను బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గోక మల్లేశం, ఉపాధ్యక్షుడు పోరండ్ల రాజన్న, ప్రధాన కార్యదర్శులుగా గొల్లపెల్లి సుదర్శన్, ఆరెల్లి అంజయ్య, కోశాధికారిగా బైర అంజయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఉర్దూ మీడియం స్కూల్ జగిత్యాలలో షీటీం అవగాహన

జగిత్యాల,ప్రభాతవార్త :



ఉర్దూ మీడియం స్కూల్ జగిత్యాలలో షీటీం ఎహెచ్‌టియు టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం ఉర్దూ మీడియం స్కూల్‌లో షీటీం ఎహెచ్‌టియు టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో మహిళలు హక్కులు,రక్షణకు షీటీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. 1.సేఫ్టీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ ఉమెన్, 2.న్యాచుర్ ఆఫ్ హరాస్మెంట్,3 హౌ టు అప్రోచ్ షీటీం,4.ఉమెన్ ట్రాఫిక్కింగ్,5 గుడ్ టచ్ బ్యాడ్ టచ్,6.చిల్డ్ మ్యారేజ్,7 డయల్ 100 ఇన్ ఎమర్జెన్సీ అనే అంశాలపై అవగాహన కల్పించారు.మహిళలు, యువతులు, విద్యార్థినిలు,ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీటీం నెంబర్‌కి 8712670783 సంప్రదించవాలని అన్నారు.సమాజాకి మాధ్యమాల్లో ఫేస్‌బుక్,వాట్స్ ఆప్,ఇన్‌స్టాగ్రామ్‌ల వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని,ఫోటోలు,వీడియోలు పోస్ట్‌చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్య క్రమంలో షీటీం ఎస్సై వెంకటేశ్వర్లు,ఎఎస్సై వాలీబాగ్,మహిళా కానిస్టే బుల్స్,ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## దొంగల బీభత్సం,,!

**-అహ్మద్ హుస్సేన్‌పల్లిలో 5 ఇండ్లలో చోరీ**
**-నగదు,బంగారు అభరణాలు ఎత్తుకెళ్లిన దుండగులు**
**-ఘటన స్థలాలను పరిశీలించిన డీఎస్పీ,సీఐ**

కోనరావుపేట,ప్రభాతవార్త



వరుసుగా ఐదు ఇళ్లలో దొంగతనానికి పాల్పడిన దొంగలు బీభత్సం సృష్టించారు. దీంతో భయాందోళనల్లో స్థానికులు ఉన్నారు. మరిమడ్ల దొంగతనం మరిచిపోక ముందే ఐదు ఇళ్లలో దొంగతనం చోటు చేసుకోవడంతో ప్రజల్లో భయాన్ని నింపుతుంది. కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామ పరిధిలోని అహ్మద్ హుస్సేన్‌పల్లిలో బుధవారం తెల్లవారు



జామున ఐదు ఇళ్లలో దొంగలు చొరబడి, నగదుతో పాటు బంగారు అభరణాలను ఎత్తుకెళ్లారు. గ్రామానికి చెందిన కుమ్మరి సుమలత ఇంట్లో చొరబడిన దొంగలు రూ.18 వేల నగదును ఎత్తుకెళ్లారు. కుమ్మరి శ్రీలేఖ ఇంట్లో 2 జతల కమ్మలను, దప్పుల రాజవ్వ ఇంట్లో రూ.2 వేలు నగదు, రాయిని లత ఇంట్లో రూ.60 వేల నగదు ఎత్తుకెళ్లగా, ఇండ్ల శ్రీనివాస్‌లో ఏమి దొరకలేదు. వారం రోజుల క్రితమే మరిమడ్ల ఇంట్లో దొంగలు చొరబడి తులంన్నర బంగారు ఎత్తుకెళ్లిన సంఘటన మరిచిపోకముందే అహ్మద్ హుస్సేన్‌పల్లిలో ఏకంగా ఐదు ఇండ్లలో దొంగతనం జరగడంతో స్థానికులు భయాందోళనలకు చెందుతున్నారు. మండలంలో దొంగతనాలు పెరిగిపోయాయి. గతంలో నిమ్మపల్లి, కొలనూర్,కోనరావుపేట గ్రామాల్లో జరిగిన దొంగతనాల్లో నిందితులను ఇప్పటి వరకు పోలీసులు పట్టుకోకపోవడంతో పాటు సొత్తును రికవరి చేయకపోవడం పై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తం అవుతుంది. కాగా విషయం తెలుసుకున్న వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారీ, చందుర్తి సీఐ కిరణ్‌కుమార్ ఘటన స్థలానికి చేరుకోని, దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. అనంతరం డ్వాగ్ స్కాడ్స్ తీసుకరావడంతో పాటు పాటు క్లూస్ టీంను రప్పించి, వేలిముద్రలను సేకరించారు. కాగా దొంగల పనియా, లేకా స్థానికంగా తెలిసిన వారి పనేనా అనే కోణంలో పోలీసులు ఆరా తీసున్నున్నారు. గ్రామంలో దొంగతనం జరిగిన ప్రదేశానికి కొంత దూరంలో కొందరు వ్యక్తులు మద్యం సేవించినట్లు, మద్యం మత్తులో ఇలాంటి పనికి పాల్పడ్డరా అనే కోణం లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కానీ ఈ దొంగతనం పోలీసులకు సవాల్‌గా మారింది.

## ఓడేడులో అప్పుల బాధతో ఒకరు మృతి

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఓడేడు గ్రామ పంచాయతీ పరిధి వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన భూక్య తిరుపతి (26) అప్పుల బాధతో గత సోమవారం పురుగుల మందు సేవించగా, చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుని భార్య భూక్య రమ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కూలీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్న తిరుపతి గత రెండు సంవత్సరాల క్రితం 1.50లక్షల రూపాయలు అప్పు చేసి ఇళ్లు కట్టాడు. తెచ్చిన అప్పునకు సంబంధించి వడ్డీలు పెరగడం, ఆదాయం లేకపోవడంతో అవి కట్టలేక మనస్థాపానికి గురై బయటకు వెళ్లి వస్తానని చెప్పి పురుగుల మందు సేవించి, ఇంటికి తిరిగి వచ్చాడు. ఈ క్రమంలో దాన్ని గమనించిన కుటుంబ సభ్యులు అతన్ని ముత్తారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు తరలించగా, చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి బుధవారం మధ్యాహ్నం మృతి చెందినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు బుధవారం శంకుస్థాపన చేశారు. చిన్నమెట్‌పల్లి, జోగిన్‌పల్లి గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు శంకుస్థాపన చేశారు. చిన్నమెట్‌పల్లిలో మాదిగ సంఘ భవనాన్ని కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ప్రారంభించారు. పైడిమడుగు గ్రామంలో కులా సంఘాలకు భవన నిర్మాణాలకు ప్రొసిడింగ్లు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని దళిత బంధు కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారని అన్నారు. గృహలక్ష్మి అర్హులకు ధపాలవారిగా అందరికి అందుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, సర్పంచులు నూతిపెల్లి గంగరాజు, ముత్తయ్య, దుంపల నర్సు రాజనర్సయ్య, ధమ్మా భీమారెడ్డి, సరికెల్లా మాల్లారెడ్డి, ఎంపీటీసీలు మాధురిగోపాల్, నర్సయ్య, పీఏసీస్ చైర్మెన్ బండి భూమయ్య, చంద్రప్రకాష్, ఉపసర్పంచులు, కార్యకర్తలు, కులా సంఘాల సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అత్యవసర సమావేశం



కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యాతిథిగా ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు పాల్గొనగా, 3అంశాలను ప్రవేశపెట్టగా సభ్యులు ఆమోదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ పట్టణాభివృద్ధి కొరకు నిధులు కేటాయించాలని పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌ను కోరగా, అందుకు స్పందించిన మంత్రి కేటీఆర్ టీయూఎఫ్ఐడీసీ ద్వారా రూ. 10కోట్లు కోరుట్ల మున్సిపాలిటీకి కేటాయించారు. నిధులు కేటాయించిన మంత్రి కేటీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ రూ. 10కోట్ల నిధులతో అన్ని వార్డుల్లో పలు అభివృద్ధి పనుల ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్‌కు పంపుటకు సభ్యులు ఆమోదం తెలిపారు. రాబోవు గణేష్ నిమజ్జనం కార్యక్రమానికి పలు ఏర్పాట్ల కొరకు రూ. 7లక్షలు కేటాయించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, మున్సిపల్ కమీషనర్ టి. రాజేశ్వర్, డిప్యూటీ డీఈఈ అభినయ్, ఏఈ లక్ష్మీ, టీపీఓ ప్రవీణ్, ఆర్ఓ తిరుపతి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**- లక్ష్మీరాజంను హత్య చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతి**

ఇటీవల కౌన్సిలర్ పోగుల ఉమారాణి భర్త పోగుల లక్ష్మీరాజంను హత్యకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ముదిరాజ్ సంఘ నాయకులు కౌన్సిల్ మీటింగ్‌కు వచ్చిన ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు వినతి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దోషులను ఇప్పటికే పోలీసులు గుర్తించారన్నారు. ఈ హత్య విషయం సీఎం కేసీఆర్ దృష్టిలో ఉందని, దుండగులు ఎంతటి వారైన వారిపై చట్ట పరంగా శిక్షలు పడేలా చూస్తామన్నారు.

# కౌన్సిలర్లందరికీ సమానంగా నిధులు కేటాయించాలి

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ రూ. 10కోట్ల నిధులు కోరుట్ల మున్సిపాలిటీకి మంజూరీ చేశారని, అట్టి నిధులను అన్ని వార్డుల కౌన్సిలర్లకు సమానంగా కేటాయించాలని కోరుతూ బీజేపీ కౌన్సిలర్లు కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రూ. 10కోట్ల నిధుల్లో బీఆర్ఎస్ కౌన్సిలర్ల వార్డులకు రూ. 30లక్షల నుండి 40లక్షలు కేటాయిస్తే, బీజేపీ కౌన్సిలర్ల వార్డులకు రూ. 20లక్షల చొప్పున కేటాయించారన్నారు. ఈ విషయమై సమావేశంలో ఎమ్మెల్యే, చైర్మెన్, వైస్ చైర్మెన్‌లను బీజేపీ కౌన్సిలర్లు అడిగామన్నారు. ఒక్కో పార్టీలకు ఒక్కో రకంగా నిధులు కేటాయించడాన్ని అభ్యంతరం వ్యక్తం చేస్తు ఇట్టి అంశాన్ని మినిట్‌బుక్‌లో ఎక్కించామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బీజేపీ కౌన్సిలర్లు మాడవేని నరేష్, శీలం విజయలక్ష్మీ, మెలుమూరి రాజమురళి, పెండెం గణేష్, దాసరి సునీత తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల ఆర్టీసీ డిపోమేనేజర్‌గా విజయమాధురి బాధ్యతలు

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల ఆర్టీసీ డిపో మేనేజర్‌గా విజయ మాధురి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. విజయమాధురి నర్సంపేట్ డిపో నుండి కోరుట్లకు బదిలీపై రాగా, కోరుట్ల డిపో మేనేజర్‌గా పనిచేసిన ప్రసూన్నలక్ష్మీ నర్సంపేట్ డిపోకి బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన విజయమాధురి మాట్లాడుతూ ప్రయాణికులకు ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

# జిల్లా టాపర్‌కు సన్మానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



ప్రభుత్వం జూనియర్ కళాశాల ఉర్దూ మీడియంలో చదివిన విద్యార్థినీ ఉమ్మెకుల్సుం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా చేతుల మీదుగా బహుమతి అందుకుంది. కాగా ఆమెను కళాశాల ప్రిన్సిపాల్ చందం రాజేష్ జిల్లాలో హెచ్ఈసీ ఉర్దూ విభాగంలో 468/500మార్కులు సాధించడం పట్ల సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఫాతిమా, షాహెదా, ఆమెనా, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సైన్స్ అధికారికి సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమం విజయవంతం చేయ దానికి కృషి చేసిన జిల్లా సైన్స్ అధికారి బాజోజి శ్రీనివాస్‌ను తపస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఎంఈఓ గంగుల నరేశం చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. శ్రీనివాస్ సేవలకు గాను స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా ప్రశంసపత్రాన్ని అందుకున్నారన్నారు.

## తపస్ మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ

ఈ నెల 19న రాష్ట్ర రాజదాని హైదరాబాద్‌లో తలపెట్టిన తపస్ మహాధర్నా కార్యక్రమ వాల్‌పోస్టర్‌ను కోరుట్లలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండలాధ్యక్ష, కార్యదర్శులు గాడిపెల్లి అంజయ్య, దాసరి రమేష్, అందె శివప్రసాద్, పిస్క రమేష్, శ్రీనివాస్, మోహన్‌రావు, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్, నాగరాజు, శంకరయ్య, పద్మశ్రీలు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



# ధూళికట్టలో స్వచ్ఛ సర్వేక్షన్ టీం పరిశీలన

ఎలిగేడు, ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామంలో బుధవారం స్వచ్ఛ సర్వేక్షన్ టీం సభ్యులు గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో మరుగుదొడ్ల నిర్వహణ తడిపొడి చెత్త వేసే విధానం ఇంకుడు గుంతలు అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023 లో భాగంగా గ్రామాన్ని పరిశీలించినట్లు టీం సభ్యులు తెలిపారు. వీరి వెంట సర్పంచి గుండె కావేరి భూమేష్, ఎంపిడివో శ్రీనివాసమూర్తి, ఎంపివో అనిల్‌రెడ్డి, సర్వేక్షన్ టీం సభ్యులతో పాటు పలువురు ఉన్నారు.

# గాలికుంటు నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎలిగేడు, ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం ఆవులకు, గేదెలకు గాలికుంటు వ్యాధులు రాకుండా ముందస్తుగా టీకాలను అందిస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచి మాడ కొండల్‌రెడ్డి అన్నారు. బుధవారం నారాయణ పల్లెలో 152 ఆవులు, గేదెలకు గాలికుంటు నివారణ టీకాలను వేసినట్లు పశువైద్యాధికారి యూనీస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సమ్మయ్యలతో పాటు రైతులు పాల్గొన్నారు.

# బీసీ బందుకు అర్హత కలిగించాలి

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :



ఇటీవల తెలంగాణ రాష్ట్రం బీసీ బంద్ ఇచ్చేందుకు సముఖత వ్యక్తం చేసి బీసీలో ఉన్న పేదవారికి బీసీ బంద్ అందజేయాలని సంకల్పంతో ఉండడంతో గౌడ కులస్థులకు కూడా బీసీ బంద్ ఇవ్వాలని బుధవారం మండల తహసీల్దార్ జాహిద్ పాషా కు వినతి పత్రం అందజేశారు. కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల కేంద్రంలో మండల అధ్యక్షులు గాదర్ల వెంకటరాజం ఆధ్వర్యంలో గౌడ కులస్థులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు ఏగోలపు సదయ్యగౌడ్, కాల్వశ్రీరాంపూర్ మాజీ ఎంపిపి గోపగోని సారయ్యగౌడ్, మండల అధ్యక్షులు గాదర్ల వెంకటరాజం మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ కార్యక్రమం నుంచి గౌడ కులస్థులను పక్కకు పెట్టడం జరిగిందని కానీ గౌడ కులస్థులలో చాలామంది పేదవారు ఉన్నారని గౌడ కులస్థులు కులవృత్తిని నమ్ముకొని బతుకుతున్నారని అలాంటి వారికి బీసీ బంధు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ బంధులో చేర్చకపోతే రాబోయే రోజులలో నియోజకవర్గంలో ముట్టడి చేస్తామని అనంతరం అసెంబ్లీ కూడా చేస్తామని ప్రభుత్వం పునరాలోచించి గౌడ కులస్థులకు న్యాయం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదుకుంటే సాధించింది...ఉద్యోగం సాధించి సిఎం సహాయనిధి రూ.1 లక్ష విరాళం

**-సిఎంకు అందించిన యువతి**
**-అభినందించిన జగిత్యాల ఎమ్మెల్యే**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :జగిత్యాల నియోజకవర్గ రాయికల్ పట్టణానికి చెందిన రుద్ర రచన చిన్ననాడే తల్లి దండ్రులను కోల్పోయినా కష్టపడి చదవి హాస్టల్ ఫీజు కట్టలేని స్థితిలో ఉండి కెటిఆర్‌కు తన పరిస్థితిపై ట్విట్టర్ ద్వారా టీట్ చేయగా స్పందించిన కెటిఆర్ కళాశాల,హాస్టల్ ఫీజు చెల్లించడమే కాక పూర్తి భాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చి తన భాధ్యత నెరవేర్చగా కెటిఆర్ సహకారంతో చదివి నేడు క్యాంపస్ ఇంటర్వ్యూలో ఉద్యోగం సాధించి, జీతంలో నుండి సిఎం సహాయనిధికి లక్ష రూపాయల విరాళంను సిఎం కెసిఆర్‌కు అంద జేయగా నేడు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో రుద్ర రచన మర్యాదపూర్వకంగా కలవగా పుష్పగుచ్చం అందజేసి,అభినందించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట నాయకులు కొత్తకొండ తిరుపతిగౌడ్,పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రావు,మాజీ లైబ్రరీ డైరెక్టర్ చెట్‌పల్లి సుధాకర్,తదితరులు ఉన్నారు.



# జగిత్యాల వార్త

## ఘనంగా అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్భంగా వారికి నివాళి అర్పించిన భారత్ సురక్ష సమితి నాయకులు. భారతి సురక్ష సమితి ఆధ్వర్యంలో స్థానిక తహశీల్ చౌరస్తా వద్ద వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.నాయకులు మాట్లాడుతూ నాడు మాజీ ప్రధానమంత్రి దేశ అభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేసి జన సంఘ్ నాయకుడిగా,భారతీయ జనతాపార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు,మూడు సార్లు ప్రధానమంత్రిగా సేవలందించిన మాజీ ప్రధాని,ఋషితుల్య స్వర్గీయ అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎసీఎస్ రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథం,నారెందుల శ్రీనివాస్,వనమాల సత్యనారాయణ,ఎండి శమియుద్దీన్,సిరిపురం గంగారాం,గదసు భూమయ్య,కొత్తకొండ బాలయ్య,సంపత్‌రావు,ఒడ్డపెల్లి మురళి,అమునగంటి రాజన్న,శిల గంగారాం,అంజన్న,తదితరులున్నారు.

## వెల్దుర్తిలో పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

జగిత్యాల అగ్రికల్చర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా పశువైద్య పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో నడుస్తున్నటువంటి ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా జగిత్యాల రూరల్ మండల వెల్దుర్తి గ్రామంలో బుధవారం 215 గేదెలకు 48 తెల్ల పశువులకు టీకాలు వేశారు.ఈ టీకాల కార్యక్రమంలో ప్రతి పశువుకు ముందస్తు చర్యల్లో భాగంగా ప్రభుత్వ సరఫరా చేసినటువంటి ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకొని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గాలికుంటు వ్యాధి పశువుల్లో ప్రాణాంతకమైనది సూక్ష్మక్రిమి సూక్ష్మజీవుల వైరస్ వలన పశువుల్లో ప్రబలి అధిక శాతం మరణాలు సంభవించే అవకాశం ఉన్నందున ఇట్టి టీకాలను విధిగా ఇప్పించుకొని పశువులు కాపాడుకునే బాధ్యత రైతులపై ఉందని పశువైద్యాధికారులు సూచిస్తున్నారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్‌లు కందుకూరి పూర్ణచందర్ రాజేష్ దైవ వీణ ఆఫీస్ అబార్డినేట్లు దమ్ము స్వామి,అనిత వెంకటమ్మ రాజు,గంగరాజు,సహాయకుడు సంజయ్ గ్రామ సర్పంచ్ ఎంపిటిసి పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల నిరసన

కథలాపూర్, ప్రభాతవార్త



మండల కేంద్రంలో "రోడ్డు ప్రమాదకరంగా ఉంది నెమ్మదిగా వెళ్లండని – బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రమాదంలో ఉందని తొందరగా మార్చేద్దమనే" నినాదంతో కాంగ్రెస్ నాయకులు చెడిపోయిన రోడ్డు వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల రోజుల క్రితం కురిసిన వర్షాలకు రోడ్లు తెగిపోయినా ఇప్పటి వరకు మరమ్మత్తులు చేయలేదన్నారు. మండలంలో తెగిపోయిన రోడ్లు, కల్వర్ట్స్, చెరువులకు బీఆర్ఎస్ ఎమె ల్యే, నాయకులు స్పందించి వాటికి మరమ్మత్తులు చేసిన ప్రజల ఇబ్బందులను తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి నాగరాజు, ఎండి.అజీం, నాయకులు అంజయ్య, పులి శిరీషహరిప్రసాద్, గంగాధర్, ధనుంజయ్, సంతోష్, అంజిరెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

గొల్లపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గ్రామానికి చెందిన పాదం శ్రీకాంత్ (28) ధర్మారం గ్రా మంలో బ్యాటరీ షాప్ నడుపుకుంటూ జీవనం కొనసాగించేవాడు.కాగా 15వ తేదినా రాత్రి 10 గంటలకు ఇంట్లో నుండి తన అన్న పాదం రాజేందర్ బైక్‌పై ధర్మారం వెళ్తుండగా మార్గమధ్యలో చందోళి గ్రామ శివారు మలుపు వద్ద ప్రమాదవశాత్తు అదుపు తప్పి బైక్ పొలంలోకి వెళ్లిపోగా పాదం శ్రీకాంత్ ఎగిరి రోడ్డు ప్రక్కకు పడగా,తలకు,ముఖానికి బలమైన గాయాలు కావడంతో మరణించాడు.అతని పల్లి పాదం శంకరవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లపల్లి ఎస్సై ఎ.నరేష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విశ్వ బ్రాహ్మణ సంఘంనూతన నియామకం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని శ్రీ గాయత్రి మాత పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ యువజన సంఘం సమావేశం బుధవారం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా దేవరకొండ కరుణాకర్,ఉపాధ్యాక్షులుగా తుమ్మనపెల్లి భూపేష్,ప్రధాన కార్యదర్శిగా తాడూరి వంశీకృష్ణ,కోశాధికారి శ్రీకోటి నీలకంఠం,ఉపాధ్యాక్షులు పొన్నాల దీపక్ చారి,కార్యదర్శిగా మారుపాక లింగబాబాచారి,సలహాదారులుగా సజ్జనపు రవిచారి,తిప్పర్తి కుమారులను ఎన్నుకోవడం జరిగింది.నూతన కమిటీగా ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి చేతుల మీదుగా ప్రశంస పత్రం స్వీకరించిన అమర్నాథ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

స్వతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఖిల్లాలో మంగళవారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా జగిత్యాల జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏఓగా పనిచేస్తున్న ఎల్



అమర్నాథ్ ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా అమర్నాథ్‌ను జిల్లా ఎస్పీ భాస్కర్,జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది మిత్రులు అభినందించారు.

## బిసి బంద్ లబ్దిదారుల చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

కొడిమ్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలానికి చెందిన 50 మంది లబ్దిదారులకు బిసి లోన్ చెక్కులను బుధవారం ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కులానికి ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని లబ్దిదారునికి నేరుగా అకౌంట్లోకి జమ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో కొడిమ్యాల మండల ఎంపిపి స్వర్ణలత,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు,సింగిల్ విండో చైర్మన్‌లు రాజ నరసిం హరావు, రాజేందర్, మల్యాల మార్కెట్ చైర్మన్ నరేందర్‌రెడ్డి,సర్పంచులు స్వామి రెడ్డి,మల్లేశం, తిరుపతి,నాయకులు అజయ్‌రెడ్డి, మహేష్, లబ్దిదారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఫింగర్ ప్రింట్స్ ఎఎస్ఐగా ఎంపికైన కానిస్టేబుల్‌ను అభినందించిన ఎస్పీ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఇటీవల వెలువడిన ఫలితాల్లో ఫింగర్ ప్రింట్స్ ఎఎస్ఐగా ఎంపికైన కానిస్టేబుల్ కిరణ్‌ను జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కానిస్టేబుల్ ఉద్యోగం చేస్తూ పట్టుదలతో శ్రమించి విజయం సాధించి నందుకు ప్రత్యేకంగా అభినం దించారు.రానున్న రోజుల్లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

## సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

సాధారణ ప్రసవాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆస్పత్రి సూపరిన్‌డెంట్ శ్రీనివాస్ కోరారు. బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో లింగన్నపేట, గంభీరావుపేట ఎఎన్ఎంలతో లింగన్నపేట వైద్యాధికారి వేణుగోపాల్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. సాధారణ ప్రసవాలు అయ్యే విధంగా గర్భిణీలను ప్రోత్సహించి సాధారణ ప్రసవాలు జరిగే విధంగా ప్రతీ ఎఎన్ఎం, ఆశావర్కర్లు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో వైద్యాధికారులు స్రుజన్, వంశీధర్‌లతో పాటు పలువురు ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## పీడీఎస్ బియ్యం పట్టివేత

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో టాటా ఏసీ వాహనం ద్వారా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని బుధవారం పట్టుకున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు. ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన మోతె యాదగిరి వినియోగదారుల వద్ద తక్కువ ధరకు బియ్యం కొనుగోలు చేసి తన టాటా ఏసీ వాహనం ద్వారా 7 క్వింటాళ్ల బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నట్లు వివరించారు. వాహనాన్ని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఎస్సై వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో బిజెపి గెలుపుకై ప్రతి కార్యకర్త కృషి చేయాలి

మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :



రాబోయే ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గంలో బిజెపి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలని బిజెపి ఫుల్ టైమర్ రాజ్‌కుమార్ తెలిపారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బుధవారం పట్టణంలోని వాసవి గార్డెన్స్‌లో బిజెపి శక్తి కేంద్ర ఇంచార్జి, సహ ఇంచార్జిల, ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ మేరకు రాజ్‌కుమార్ మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి రావాలంటే శక్తి కేంద్ర ఇంచార్జిలు, బూత్ సభ్యులు రాబోయే రోజుల్లో జరగబోయే ఎలక్షన్లలో క్రీయాశీలక పాత్ర పోషించాలని తెలిపారు. బిజెపిని ప్రజల్లో బలపరచాలంటే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి వివరించి బిజెపిని అధికారంలోకి తీసుకరావడానికి పాటుపడాలని దిశానిర్దేశం చేశారు. శక్తి కేంద్రం ఇంచార్జిలు ప్రతి బూత్‌లో బూత్ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అవినీతి వివరించి బిజెపి సురక్షిత పాలన అవశ్యకతను తెలియపరిచి బిజెపి గెలుపుకు కష్టపడాలని కోరుట్ల నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగురవేయడానికి సంసిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, మండలాధ్యక్షుడు కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి, బిజెపి నాయకులు సుఖేందర్‌గౌడ్, జెఎన్.సునీతా వెంకట్, శీలం వేణు, దొనికేల నవీన్, , కుడుకుల రఘు, , సుంకెటి విజయ్, బొడ్ల నరేష్, ఆర్మూర్ రంజిత్, పీసు రాజేంధర్‌రెడ్డి, ఆర్మూర్ రంజిత్, కలికోట శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## కోరుట్ల చాత్తాద శ్రీవైష్ణవ సంఘాధ్యక్షునిగా చంద్రప్రకాష్

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల చాత్తాద శ్రీవైష్ణవ సంఘ అధ్యక్షునిగా పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు కల్వకోట చంద్రప్రకాష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలో ఎన్నికల అధికారి కల్వకోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంఘ ఎన్నికలు జరిగాయి. సంఘ సభ్యులంతా ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వీరిలో అధ్యక్షునిగా కల్వకోట చంద్రప్రకాశ్, ప్రధాన కార్యదర్శిగా చింత లక్ష్మీనారాయణ, కోశాధికారిగా కల్వకోట శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా చింత సురేష్, తిరునగరి రమణ, సంయుక్త కార్యదరన్శిగా తిరుకోవెల నారాయణ, శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులుగా కృష్ణస్వామి, సూర్యనారాయణ ప్రసాద్, నరేందర్‌లు ఎన్నికయ్యారు.

## మాజీ ప్రధాని వాజ్‌పేయ్‌కు ఘన నివాళులు

మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :



భారతీయా జనతా పార్టీ వ్యవస్థాపక సభ్యుడు, మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బీహరి వాజ్‌పేయ్ వర్ధంతిని పురష్కరించుకుని పట్టణంలోని శ్రీ వాసవి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన చిత్రపటానికి బిజెపి శ్రేణులు పూలమాల వేసి బుధవారం ఘన నివాళులర్పించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ వాజ్‌ఫేయ్ ఆశయ సాధనను కొనసాగిస్తూ బిజెపి పార్టీని బలోపేతం చేస్తామని వారి స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, మండలాధ్యక్షుడు రాజ్‌పాల్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ సుఖేందర్‌గౌడ్, రాష్ట్రకార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్, బిజెపి, బిజెవైఎం నాయకులు శీలం వేణు, జెఎన్. సునీత వెంకట్, దొనికెల నవీన్, కుడుకుల రఘు, సుంకెటి విజయ్, బొడ్ల నరేష్, ఆర్మూర్ రంజిత్, పీసు రాజేంధర్‌రెడ్డి, శ్రీధర్, జనార్ధన్‌రెడ్డి, కలికోట శ్రీకాంత్, గౌతమ్, లక్ష్మణ్, ఆకుల శ్రీనివాస్, మహేష్, రూపేష్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరం

ముస్తాబాద్, ప్రభాతవార్త.



సైబర్ మోసాల పట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సిఐ సదన్ కుమార్ సూచించారు. మండలంలోని మద్ది కుంట గ్రామంలో ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు సిఐ సదన్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజలకు ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాలు, షీటీంల సేవలు, పలు అంశాలపై వివరించారు. మహిళల రక్షణకు షీటీంలు ఎల్లవేళలా పని చేస్తాయని, మహిళలు ఎలాంటి పరిస్థితుల్లో ఏదైనా అత్యవసరమైతే వెంటనే షీ టీంలను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ శేఖర్, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ నాయకులు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఆధైర్య పడొద్దు పార్టీ అండగా ఉండి ఆదుకుంటుందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కామినేని చక్రధర్‌రెడ్డి అన్నారు. గంభీరావుపేట మండల బీజేపీ నాయకుడు చిటుకుల లక్ష్మణ్ ఇటీవల ఆకస్మీకంగా మృతిచెందగా వారి కుటుంబాన్ని బుధవారం పరామర్శించి కుటుంభికులకు మనోధైర్యం కల్పిస్తూ ఆర్థిక సహాయాన్ని అందచేశారు. రాష్ట్రంలోని బీజేపీ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన పార్టీ వారికి అండగా ఉండి చేయూత నిస్తుందని అన్నారు. ఆయన వెంట మండల శాఖ బీజేపీ అధ్యక్షుడు గంట అశోక్, అసెంబ్లీ కన్వీనర్ మల్లారెడ్డి, ముస్తాబాద్ మండల శాఖ అధ్యక్షులు కార్తీక్‌రెడ్డి, చికోడు సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, నాయకులు సంతోష్‌రెడ్డి, పత్తి స్వామిరాజ్, వార్డు సభ్యులు రాజిరెడ్డి, మేకార్తి శ్రీనివాస్, పర్శాగౌడ్, విగ్నేష్‌గౌడ్, శ్రీనివాస్, బాలరాజు, రమేష్, దేవరాజులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌కు సన్మానం

మల్లాపూర్ – ప్రభాతవార్త :



మల్లాపూర్ మండల నూతన తహసీల్దార్‌గా ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన లకావత్ వీర్‌సింగ్‌ను బుధవారం యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షుడు బొడ్డు రాజేష్ బుధవారం మర్యాదపూర్వకంగా తహసీల్దార్ కార్యాలయంలో కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట యువజన నాయకులు బాడె బాలు, రాసమల్ల రవి, నటకరి మల్లిఖార్జున్, రమేష్, సుంకె గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామదేవతలకు గంగనీటితో అభిషేకం

మల్లాపూర్ – ప్రభాతవార్త :



శ్రావణమాసం అమావాస్యను పురష్కరించుకుని మండలంలోని కుస్థాపూర్ గ్రామం నుండి మొగిలిపేట గ్రామం వరకు 4 కిలోమీటర్ల పరిధి మేరకు కుస్థాపూర్ గ్రామస్థులు ఇంటికి ఒకరు గంగ నీళ్ళను బిందెలతో కాలినడకన తీసుకవచ్చి గ్రామంలోని గ్రామదేవతలను భక్తిశ్రద్ధలతో బుధవారం అభిషేకించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సరికెల లక్ష్మి మహిపాల్, ఉపసర్పంచ్ దంతలా సాయిప్రసాద్, గ్రామనాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## హుండీ ఆదాయం లెక్కింపులో చేతివాటం బహిర్గతం చేయాలని ఫిర్యాదు

మల్యాల, ప్రభాత వార్త:



పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఈనెల 8న జరిగిన హుండీ ఆదాయం లెక్కింపులో చేతివాటం జరిగిందని, ఆరోజు లెక్కింపు సందర్భంగా సిసి ఫుటేజీలను పరిశీలించి అవినీతిని బహిర్గతం చేయాలని కొండగట్టు పాలక మండలి ధర్మకర్త జున్ను సురేందర్ తో పాటుగా ముత్యం పేట గ్రామ సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి బుధవారం కొండగట్టు ఆలయ ఈవో వెంకటేష్ ఫిర్యాదు చేశారు. ఆలయంలో లెక్కింపు సందర్భంగా ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ వ్యవహరించిన తీరు అనుమానాలకు దారి తీస్తున్నాయని, దీనిపై ఆరోజు, ఆ స్థలంలో లెక్కింపు జరుగుతున్న సిసి ఫుటేజీలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందజేసినట్లు ధర్మకర్త సురేందర్ తెలిపారు. అయితే ఇందుకు దేవాదాయ శాఖ కమీషనర్ కి సమాచారం అందించి ఆయన సూచన మేరకు చర్యలు తీసుకుంటామని ఈవో హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

## గణేష్‌కు ఘన సన్మానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



గణేశ నవదుర్గా మండలి నూతన అధ్యక్షునిగా ఎన్నికైన సామాజికి వేత్త, రక్తదాన సంధానకర్త, పాత్రికేయుడు కటుకం గణేష్‌ను జిల్లా పద్మశాలీ సంఘ అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, కోరుట్ల పద్మశాలీ సంఘ యువత అధ్యక్షుడు ఎక్కల్‌దేవి నవీన్‌లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక సేవలో ముందుండి ఎన్నో రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి యువతలో అపోహలు తొలగించారన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జిందం లక్ష్మీనారాయణ, ఎంబేరి నాగభూషణం, నాయకులు గడ్డం మధు, గుడ్ల మనోహర్, జిల్లా ధనుంజయ్, గుండేటి రాజ శేఖర్, ముల్క ప్రసాద్, ఎక్కల్‌దేవి గంగాధర్, ఆడెపు మధు, నరేష్, ప్రసాద్, వినయ్, ప్రేమ్, మనోజ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత కంటి వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోవాలి

మల్లాపూర్ – ప్రభాతవార్త :

లయన్స్‌క్లబ్, జనరల్ సెక్రటరి కేతన్ సురేష్ ఆధ్వర్యంలో మల్లాపూర్ మండల కేంద్రంలోన వాసవి ఆలయం వద్ద నేడు నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ కంటి పరీక్షలకు హాజరయ్యే ప్రజలు ఉదయం వేళలలో వైద్య శిబిరానికి చేరుకుని వైద్య పరీక్షలు చేయించుకుని తగిన మందులను, అద్దాలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గద్దర్ సంస్మరణ సభ

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలోని ఎస్‌సి కాలనీలో యూత్ ఆధ్వర్యంలో బుధవారం ప్రజా యుద్ధనౌక గద్దర్ సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దాసరపు శ్రీనివాస్, రజనీకాంత్, గురువయ్యా, మహేందర్, సంపత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఏ స్టేట్‌కు పర్మిషన్ ఏది..?

**-గ్రామ పంచాయతీ అనుమతులు లేకుండా కట్టడాలు**
**-నాగారం శివారులో అక్రమంగా ఇళ్ల నిర్మాణం**
**-పట్టించుకోని అధికారులు**
**-అధికారుల తీరు పై పలు అనుమానాలు**

కోనరావుపేట, ప్రభాతవార్త



పేదోడు ప్రహారీ గోడ పెట్టుకోవాలం టనే సవాలక్ష పర్మిషన్‌ల పేరిట వేధించే అధికారులు, ఏకంగా గ్రామ శివారులో ఏస్టేట్ ఏర్పాటు చేసుకోని, అందులో ఎలాంటి అనుమతులు లేకుండా ఇళ్ల నిర్మాణాలు చేపట్టినప్పటిన అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. పేదోడికి ఒక న్యాయం, ఉన్నోడికి ఒక న్యాయం జరిగేలా ఇక్కడ అధికారులు వ్యవహరిస్తున్నారు. కొద్ది రోజులుగా ఇండ్ల నిర్మాణాలు చేపట్టినప్పటికీ, అధికారులకు పర్మిషన్ లేకున్నా పనులు చేస్తున్నారనే విషయం తెలిసిన చర్యలు తీసుకోవడంలో జంకుతున్నారు. ఎందుకంటే ఆ నిర్మాణాలకు స్థానిక నాయకులు మద్దతుతోనే చేపడుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. కోనరావుపేట మండలం నాగారం గ్రామ శివారులో దాదాపు 25 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ ఏర్పాటుతో పాటు ఒక గెస్ట్ హౌజ్, వర్కర్‌లకు గదులు, కమర్షియల్ షెడ్ నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ ఆటు వైపు అధికారులు కన్నెత్తి చూడడకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తుంది. తద్వారా గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండానే ఇళ్ల నిర్మాణాలు చేపడితే ప్రతి యేటా ఇంటి పన్ను కట్టుకుండా ఉండడంతో పంచాయతీకి ఆర్థిక వనరు రాకుండా పోతుంది. ఇలా ఇష్టారాజ్యంగా ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్న విషయం బహిరంగానే అధికారులు తెలిసినప్పటికి చర్యలు తీసుకోవడంలో మీనమేషాలు లెక్కించడంలో అంతర్యం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. స్థానిక పంచాయతీ కార్యదర్శికి తెలియకుండానే నిర్మాణాలు సాగుతున్నాయంటే పలు అనుమానాలకు తావిస్తుంది. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లో ఇదే తంతూ జరుగుతున్నప్పటికి అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. కొన్ని గ్రామాల్లో అసైన్డ్ భూముల్లో కూడా ఇళ్ల నిర్మాణాలు చేపట్టినప్పటికి అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడంలో జాప్యం చేస్తున్నారు. ఇప్పటికైనా అక్రమ ఇళ్ల నిర్మాణాలను కట్టడి చేసి, పంచాయతీకి వచ్చే ఆదాయాన్ని వచ్చేలా అధికారులు పాటుపడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అక్రమ కట్టడాలపై కొరడా ఝుళిపించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు. నాగారంలో చేపట్టిన అక్రమ కట్టడాల పై ఎంపీవో రాజును వివరణ కొరగా అక్రమ ఇళ్ల కట్టడం విషయం తనకు తెలియదని, పర్మిషన్‌లు ఉన్నాయా లేవనే విషయాన్ని పున:పరిశీలిస్తామన్నారు. లేని పక్షంలో పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం 2014-18 లోని సెక్షన్ 114 ( ప్రకారం నోటీసులు జారీ చేస్తామన్నారు. ఒక వేళ ఎలాంటి అనుమతులు లేకుండా ఇళ్ల కట్టడాలు చేపడితే తొలగిస్తాం. ఇళ్ల కట్టడాలకు తప్పని సరిగా గ్రామ పంచాయతీ పర్మిషన్‌లు తీసుకోవాలని రాజు పేర్కొన్నారు.

## ఏఐటియూసి ఆద్వర్యంలో ఏఎల్పిలో గేట్ మీటింగ్

రామగిరి-ప్రభాతవార్త



సింగరేణిలో ఎలక్షన్లు జరపకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని ఏఐటియుసి జనరల్ సెక్రెటరి వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. ఏఎల్పిలో ఫిట్ సెక్రెటరి గంగాధర్ రెడ్డి ఆద్వర్యంలో నిర్వహించిన ఏఐటీయూసి గేట్‌మీటింగ్ లో వారు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం వేలాది కోట్లు రాష్ట్ర ప్రభుత్వంకు దారదత్తం చేస్తుందని, కేసీఆర్ సీఎం గా ఉన్నంత కాలం సింగరేణిలో శ్రీధర్ సి అండ్ ఎండి గా ఉంటారని విమర్శించారు. టిబిజికేయస్ యూనియన్ సాధించిన హక్కులు ఏమిలేవని, మేము అనేక హక్కులు సాధించామని కాబట్టి మమ్మల్ని మీరు ఆదరించాలని అన్నారు. సింగరేణి ఏరియాలో ఉన్న మెడికల్ కాలేజి లో 50శాతం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కోల్ ఇండియాలో వేజ్‌బోర్డు ఏరియల్స్ ఇప్పటికే చెల్లించారని మనకు వచ్చే వేజ్‌బోర్డ్ ఏరియల్స్ వచ్చే నెల మూడో తేదిన చెల్లించాలని అన్నారు. స్వంత ఇంటి పథకం అమలు చేయాలని, క్రొత్త బావులు ప్రారంబించాలని, మెడికల్ బోర్డు లో వందలకోట్ల దందా వసూలు చేస్తున్నారని అన్నారు. ఈనెల 25,26,27 తేదిలలో జరిగే ఏఐటీయూసి మహాసభలకు కార్మికులందరు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి జనరల్ సెక్రెటరి వైవి రావు, ఆర్జి3 ఆఫీస్ ఇంచార్జ్ రాంచెందర్, బ్రాంచ్ సెక్రెటరి ఎమ్మార్సి రెడ్డి, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ కందికట్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారాల క్యాంపెయిన్‌లను విజయవంతం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.



కేంద్రంలో మోడీ సర్కారు అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఐఎఫ్‌టియు జాతీయ కమిటీ పిలుపు మేరకు ఈ నెల 21 నుంచి 27 వరకు జిల్లాలోకార్మిక సెక్టార్లలో జరిగే ప్రచారాలు, క్యాంపెయిన్‌లను విజయవంతం చేయాలనిఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్ పిలుపునిచ్చారు. గోదావరిఖని ఐఎఫ్‌టియు కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేయడాన్ని ఆపాలని, కనీస వేతనాల చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో జరిగే ప్రచార క్యాంపెయిన్‌లలో కార్మిక వర్గమంతా ఐక్యంగా పాల్గొనాలని కోరారు. ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ.క్రిష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎ.వెంకన్న, నాయకులు బి.అశోక్, చిలుక శంకర్, కె.మొగిలి, డి.బుచ్చమ్మ, ఎం.దుర్గయ్య, ఎం.కొమురయ్య, టి.రాయమల్లు, బొట్టు రవి కుమార్, కె.ఎల్లయ్య, డి.రాజేశం, టి.రాంకీ తదితరులున్నారు.

## బిఎంఎస్ కృషి ఫలితంగానే సిఎంపిఎఫ్ ఆన్‌లైన్ సేవలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



బిఎంఎస్ కృషి ఫలితంగానే బొగ్గు గని కార్మికులకు కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సిఎంపిఎఫ్) భవిష్య నిధి ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి వచ్చాయని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్ సిస్టం ద్వారా మెరుగైన సేవలు బొగ్గు గని కార్మికులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని బిఎంఎస్ నాయకులు చేసిన డిమాండ్ మేరకు సిఎంపిఎఫ్ కమీషనర్ విజయ్ కుమార్ మిశ్రా ఆన్‌లైన్ చేసేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. అయితే జులై 12 నుంచి ఆన్‌లైన్ మొదటి దశ ప్రారంభమయ్యిందని తెలిపారు. సింగరేణి కార్మికులకు ఆన్‌లైన్ సేవలు ట్రయల్ రన్ పద్దతిలో అందిస్తున్నారని, సిఎంపిఎఫ్ ఆర్గనైజేషన్ పద్దతిలో లాగిన్ చేసుకోవాలని, సెల్ నెంబర్ ద్వారా సిఎంపిఎఫ్ నిధిని మెయిల్ ఐడి ఏర్పాటు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆన్‌లైన్ సేవలు అధికారికంగా బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రకటించే వరకు సవరణలు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రాజన్న సిరిసిల్ల వార్త

## అపెరల్ పార్కులో ఉపాధికి కృషి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త




నాబార్డ్ సహకారంతో ఐఆర్‌డిఎస్ స్వచ్చంద సంస్థ అధ్వర్యంలో టెక్స్‌టైల్స్ పార్కును శిక్షణ పొందిన 40మంది మహిళలు సందర్శించడం జరిగిందని టెక్స్‌టైల్స్ పార్కు అధ్యక్షుడు అనిల్ తెలిపారు. బుధవారం ఫాబ్రిక్ పెయింటింగ్ పై శిక్షణ పొందిన ఎస్‌హెచ్‌జి మహిళలు విజ్ఞాన యాత్రలో భాగంగా వస్త్ర ఉత్పత్తిని కుట్టు శిక్షణ కేంద్రాన్ని సందర్శించడం జరిగిందన్నారు. గంభీరావుపేట మండలం లోని కొత్తపెల్లి, గజసింగవరం, గ్రామలలో శిక్షణ పొందిన మహిళలు అపెరల్ పార్కులో ఉపాధి కల్పించాలని కోరారు. అందుకు అవసరమైన 10 రోజుల శిక్షణ పార్కులో అందించి తప్పకుండా అపెరల్ పార్కులో ఉపాధి పొందేందుకు కృషి చేస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రమణ, జనార్దన్, కోంద్ర రాజలింగం, తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ బిసి సెల్ అధ్యక్షులు నియమకం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



బిసి, మైనార్టి సెల్ అధ్యక్షల నియమకం బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ అందజేశారు. బిసి సెల్ అధ్యక్షుడు శ్రీరాముల వెంకటేశం, మైనార్టి సెల్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు మొహ్మద్ అహ్మద్, నియమక పత్రం కూస రవీందర్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై నమ్మకంతో అధ్యక్ష పదవి నియమించినందుకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ప్రజ సమస్యలపై నిత్యం పోరాడుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అకునూరి బాల్‌రాజ్, వెంగళ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్ట మధుకు ఆదివరాహస్వామి జయంత్యుత్సవముల ఆహ్వాన పత్రిక అందజేత

కమాన్‌పూర్-ప్రభాతవార్త



కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆదివరాహస్వామి జయంత్యుత్సవములు ఈనెల 27,28,29 తేదీల్లో జరగనున్న సందర్భంగా పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ కు కరీంనగర్ లోని పివిఆర్ ప్లాజా లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇనగంటి రామారావు, ఆలయ ఈఓ కాంతా రెడ్డి, ఆలయ అర్చకులు కలకుంట్ల వరప్రసాద చార్యులు జయంత్యుత్సవములకు రావాలని కోరుతూ ఆహ్వాన పత్రిక అందజేసి శాలువాతో సన్మానించారు.

# బిఎస్పి.. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుంది

**- మహిళలకు 50శాతం సీట్లు, బిసీలకు 70సీట్లు, ట్రాన్స్‌జెండర్లకు 5సీట్లు, ఎస్సి రిజర్వేషన్ల స్థానాలు యధావిధి, ఎస్టిలకు అధిక ప్రాధాన్యం**

**- రాష్ట్ర మహిళా కన్వీనర్ శిరీష**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు, అట్టడుగు వర్గాల దివంగత నేత కాన్షిరాం కలలు కన్న బహుజన రాజ్యం తెలంగాణ రాష్ట్రంలో రేపు జరగబోయే సాధారణ ఎన్నికలలో బహుజన సమాజ్ వాది పార్టీ రాష్ట్ర కన్వీనర్ ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్ సారధ్యంలో అధికారం చేపట్టబోతున్నదని, బహుజనులందరికి ఇదోక అరుదైన అవకాశమని, తెలంగాణ రాష్ట్ర బహుజన సమాజ్ పార్టీ మహిళా కన్వీనర్, ఉత్తర తెలంగాణ ఇంచార్జి ఆకినపల్లి శిరీష బుధవారం ప్రభాతవార్తకు తెలిపారు. వేలాది మంది విధ్యార్థులు, ఉద్యోగులు, ప్రాణత్యాగాల ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిది సంవత్సరాలుగా ప్రజాసంక్షేమం గాలికి ఒదిలేసి, కుటుంబపాలనలో అధికారం రాజ్యమేలుతున్నదని, ఎస్సి, ఎసి ట్, బిసి, మైనార్టీలను అడుగడుగున అనగదొక్కుతూ, రాజ్యాధికారంలో కింద నుండి మీది దాక అన్ని పదవులు ఆ వర్గం ప్రజలకే దక్కాయని మహిళా కన్వీనర్ శిరీష ఆవేదన వ్యక్తం చేసారు. బిఎస్పి అధినేత్రి మాయవతి ఆధేశాల మేరకు ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను చైతన్యపరుస్తూ, బహుజన రాజ్యం కోసం, ఆయన వేస్తున్న అడుగులు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన బడుగు వర్గాల జీవన శైలిని మార్చడానికి రాష్ట్ర వ్యాప్తంగా దూసుకుపోతున్నడని, ఇక బహుజనులను అడ్డుకోవడం ఏ రాజకీయ పార్టీ తరం కాదని శిరీష భరోసా వ్యక్తం చేసారు. అన్ని రాజకీయ పార్టీల బూర్జువా పంతాన్ని బిఎస్పి వీడి రాష్ట్రంలో ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీలు 75శాతానికి పైగా ఉన్నారని, అందులో 50శాతం పై చిలుకు ఉన్న వెనుకబడిన కులాల నుండి అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ, 70శాతం సీట్లు బిసిలకు రాష్ట్రంలో రేపు జరుగనున్న ఎని న్నికలలో కేటాయింపు చేయనున్నట్లు శిరీష పేర్కొన్నారు. ముఖ్యంగా 119 శాసనసభ స్థానాలలో 50శాతం సీట్లు మహిళలకు, అందులో నుండి 5సీట్లు ట్రాన్స్‌జెండర్లకు, రాష్ట్ర బిఎస్పి అధిష్టానం కేటాయించబోతున్నట్లు శిరీష హర్షం వ్యక్తం చేసారు. బహుజన సమాజ్ పార్టీ టికెట్ పొంది, ఏనుగు గుర్తుపై గెలిచి అధికార దాహంతో పార్టీలు పిరాయించే వారికి ఆదిలోనే బ్రేక్ ఇవ్వడానికి రాష్ట్ర బిఎస్పి అధిష్టానం చర్యలు తీసుకుంటున్నదని శిరీష అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ, ఇతర సామాజిక వర్గాలలో విద్యావంతులను, నిరాక్షరాస్యులను రెండు సంవత్సరాలుగా ఊరూరా తిరుగుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలకు అందుతున్న ఫలాలు, హక్కులు, మనకు ఉన్న విధులను గుర్తుచేస్తూ అన్ని వర్గాల మహిళలను జాగృతం పరుస్తూ, బహుజన సమాజం ఇంత వరకు నష్టపోయిన తీరుతెన్నులను ప్రజలకు వివరిస్తున్నామని శిరీష పేర్కొన్నారు. విద్యావంతులైన అన్ని సమాజిక వర్గాల నుండి 50శాతం అసెంబ్లీ స్థానాలను మహిళలకు బహుజన సమాజ్ పార్టీ పోటీలో నిలపబోతున్నట్లు కన్వీనర్ శిరీష అన్నారు. రేపు జరగబోయే ఎన్నికలలో అధికారం కోసం అడ్డదారులు తొక్కే బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీల అక్రమ నల్లదన ప్రవాహాన్ని, మద్యం పంపిణీని రాష్ట్ర వ్యాప్తంగా అడుగడుగున అడ్డుకోవడానికి బిఎస్పి యువతి, యువకులు గ్రామ గ్రామాన వార్డు స్థాయి నుండి సిద్దంగా ఉన్నారని రాష్ట్ర మహిళా కన్వీనర్ శిరీష రాజకీయ పార్టీలకు హెచ్చరికలు



చేసారు. బహుజన సమాజ్ కోసం ఇంత కాలంగా పార్టీ కోసం పాటుపడిన వారిని రేపు బహుజన సమాజ్ పార్టీని ఏకదాటిపై ముందుకు నడిపించేవారిని ఇప్పటికే రాష్ట్ర బిఎస్పి అధినేత ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్ వడబోసి వడబోసి సిద్దం చేసి ఉంచినట్లు శిరీష తెలిపారు.

**ట్రాన్స్‌జెండర్లకు 5సీట్లు కేటాయింపు..** సమాజంలో అడుగడుగున అవమానాలు ఎదుర్కొంటూ, చిన్నచూపుకు గురవుతూ, హేళనలకు, అవమానాలకు గురై అదోలోకంగా సమాజంలో జీవిస్తున్న ట్రాన్స్‌జెండర్లకు తెలంగాణ రాష్ట్రంలో బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పి) అండగా నిలిచిందని, రాష్ట్ర వ్యాప్తంగా వారిలో కమిటీలు ఏర్పాటు చేసి, రాజకీయంగా చైతన్యవంతులుగా చేసామని మహిళ కన్వీనర్ శిరీష అన్నారు. 119 అసెంబ్లీ స్థానాలలో 5టికెట్లు ట్రాన్స్‌జెండర్లకు బిఎస్పి రాష్ట్ర అధిష్టానం కేటాయించడం జరిగిందన్నారు. వరంగల్ నుండి ఒక ట్రాన్స్‌జెండర్‌ను ఇప్పటికే అభ్యర్థిగా ప్రకటించడం జరిగిందని, ఆ స్థానం బిఎస్పి కైవసం చేసుకుంటుందని శిరీష ఆశభావం వ్యక్తం చేసారు. ఇంత వరకు మన రాష్ట్రం నుండి ట్రాన్స్‌జెండర్లకు రాజకీయ హక్కుగా గుర్తించి బహుజన సమాజ్ పార్టీ మొట్టమొదటి సారిగా ట్రాన్స్‌జెండర్‌లకు శాసనసభ ఎన్నికలలో స్థానం అధిష్టానం కల్పించబోతున్నట్లు మహిళా కన్వీనర్ ఆకినపల్లి శిరీష తెలిపారు. 2023-24 లో జరగబోతున్న సాధారణ శాసనసభ ఎన్నికలలో బహుజన మేధావిలోకం డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జోత్యరావుపూలే, కాన్షిరాం లు కలలు కన్న ఆశయాలకు కట్టుబడి ఒక్క తాటిపైకి వచ్చి బహుజన సమాజం రాజ్యాధికారం చేపట్టే ఐక్యత రాగాన్ని అందరు తమనవంతుగా, విధిగా స్వీకరించి, కలిసికట్టుగా పొరాడే సమయం ఇదేనని, మహిళలు, పురుషులు, యువతి, యువకులు, సబ్బండ అనగారిన వర్గాల ప్రజలు కలిసి రావాలని బిఎస్పి పార్టీ రాష్ట్ర మహిళా కన్వీనర్ ఆకినపల్లి శిరీష పిలుపునిచ్చారు.

# బ్యాంక్ సమీపంలో డ్రైనేజీ నిర్మాణంలో మెట్లు, లెవల్ చేయడం మరిచిన వైనం

**- రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న ప్రజలు, బ్యాంక్ సిబ్బంది**

**- పట్టించుకొని మున్సిపల్ పాలక వర్గం**

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :** మెట్‌పల్లి పట్టణంలోని ఖాదీ గ్రామోద్యోగ్‌లోని యూనియన్ బ్యాంక్, ఇతరత్రా దుకాణ సముదాయాలకు జాతీయ రహదారి పక్కనున్న ద్వారం గుండా వెళ్ళలేక ప్రజలు, బ్యాంక్ సిబ్బంది, వ్యాపారులు చాలా ఇబ్బందులకు గురవుతూ వెనుక ద్వారం వెల్లుల్ల రోడ్ నుండి ప్రవేశించి తిరిగి నానా ఇబ్బందులకు గురవుతూ అలాగే వెనుకకు వెళ్ళాల్సిన దుస్థితి ఏర్పడింది. గతంలో జాతీయ రహదారి పక్కన నుండి బ్యాంక్‌కు వెళ్ళే గేట్ సమీపంలో డ్రైనేజిని నిర్మించి దానికి సంబంధించిన మెట్లు, వాహనాలు వెళ్ళేందుకు డ్రైనేజి-రోడ్డుకు మధ్య లెవల్‌ను సరిచేయడం కాంట్రాక్టర్ మరిచిపోయారు. ఒక వేళ నిర్మించిన ప్రతి సారి డ్రైనేజి మరమ్మత్తుల దృష్ట్యా మెట్లు తొలగించడం జరుగుతుంది. ఇట్టి కారణంగా వాహనదారులు, ప్రజలు, బ్యాంక్ సిబ్బంది, వ్యాపారస్థులు తమ వ్యాపార, పని నిమిత్తం ఖాదీలోకి రహదారి పక్క నుండి ప్రవేశించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న మున్సిపల్ పాలకవర్గం పట్టించుకోవడం లేదని ప్రజలు, వ్యాపారస్థులు, బ్యాంక్ సిబ్బంది చర్చించుకుంటున్నారు. బుధవారం ఓ వ్యక్తి తన పని నిమిత్తం వెనుక ద్వారం వెల్లుల్ల రోడ్ నుండి కారుతో ఖాదీలోకి ప్రవేశించి పని ముగిశాక అట్టి కారు వాహనదారుడు ఖాదీ మెయిన్ గేట్ నుండి



బయటకు వెళ్ళే తరుణంలో డ్రైనేజి పై నుండి కారును కిందకు దించగా కారు డ్రైనేజికి, రహదారికి మధ్యలో ఇరుక్కుపోయింది. ఈ సమయంలో వాహనదారుడు కారు నుండి బయటకు వచ్చి వ్యయప్రాయసాలకు ఓర్చి తన కారుని ఓ నలుగురు వ్యక్తుల సాయంతో కిందకు దించుకుని అక్కడి నుండి వెళ్ళిపోయాడు. ఇట్టి పరిస్థితిని గమనించిన వాహనదారులు, ప్రజలు ఇప్పటికైనా మున్సిపల్ పాలకవర్గం గమనించి రహదారికి డ్రైనేజికి గల లెవల్‌ను సరిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# గిరిజన ప్రజలతో మమేకమై సాగుతున్న గడపగపడకు మాజీ ఎమ్మెల్యే విజయ రమణ రావు

**ఓదెల, ప్రభాత వార్త:** హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో భాగంగా గడప గడపకు కాంగ్రెస్ పార్టీ పల్లె పల్లెకు విజ్జన్న అనే నినాదంతో ఓదెల మండలంలోని లంబాడీ తండా గ్రామంలో టిపిసిసి ఉపాధ్యక్షులు, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు పాదయాత్రను చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఓదెల మండలంలోని లంబాడితండ గ్రామంలో బుధవారం సాయంత్రం పాదయాత్రగా ప్రతి గడప గడపకు వెళ్ళి వారి సమస్యలను అడిగి తెలుసుకుని ప్రజలతో అడుగులో అడుగు వేసుకుంటూ పాదయాత్ర చేయడం జరిగిందని, ఈ గ్రామంలో నేను పాదయాత్ర చేస్తుంటే ప్రజలు మాకు అనేక సమస్యలు వివరించారని, ఈ రాష్ట్ర ప్రభుత్వం లంబాడి, గిరిజన ప్రజలను పట్టించుకోకుండా వారికి అందాల్సిన రిజర్వేషన్లు గాని ఇతరత్రా పథకాలను అందించకుండా కాలం గడుపుతున్నారని మండిపడ్డారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మీకు ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు రాకుండా ఉంటాయని కాంగ్రెస్ పార్టీ పేదలకు, గిరిజనులకు, ప్రజలందరికి అండగా నిలిచి గొప్ప సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఈ సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి పేద ప్రజలను పట్టించుకోకుండా నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్ రూం కూడా మంజూరు చేయకుండా పబ్బం గడుపుతున్నారని మండిపడ్డారు. ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం, బిజెపి ప్రభుత్వాలు గ్యాస్, పెట్రోల్, డిజీల్, నిత్యావసర సరుకుల ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ముంజుల రాజేశం, ఉప సర్పంచ్ గుగులోతు నిమ్మ, లింగేష్, సీతారాం, వెంకట మోహన్, సంతోష్, సాలమ్మ, మల్లమ్మ, వీరమ్మ, నాగేష్, విజయ్, గణేష్, రాజేష్, సువర్ణ, మంజా వంశీ, నవీన్, భాస్కర్, కుల్య, ఆల్ల సుమాన్ రెడ్డి, కంకణాల భాస్కర్ రెడ్డి, సతీష్, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరికలు

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**వెల్గటూర్,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి,సంక్షేమం పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని రాష్ట్రసంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం చెగ్యాం,మొక్కాట్రావుపేట గ్రామాల విశ్వబ్రాహ్మణ కులానికి చెందిన 40 మంది తిరుమల చారి,నాస్పురి నరసింహస్వామి ఆధ్వర్యంలో ధర్మపురి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి మంత్రి బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ సారధ్యంలో 10 ఏండ్ల పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో చెరవేగంగా అభివృద్ధి చెంది,ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అద్భుతమైన ప్రగతి సాధిస్తుందన్నారు.పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని,ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల విశ్వబ్రాహ్మణ కుల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మన బస్తీ మన బడి పనులను పరిశీలించిన జిల్లా విధ్యాధికారి జగన్మోహన్‌రెడ్డి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ హైస్కూల్లో ఒక కోటి 64 లక్షలతో నిర్మితమవుతున్న మన బస్తీ మన బడి పనులను జిల్లా విద్యాధికారి బి.జగన్మోహన్‌రెడ్డి బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు తరగతి గదులను,డైనింగ్ హాల్ నిర్మాణాలు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరగా ప్రమాణాలు పాటించాలని,త్వరగా పనులను పూర్తి చేయాలని వారు కోరారు.అనంతరం గాంధీ చలనచిత్రం తిలకించిన విద్యార్థులను స్వాతంత్ర్య ఉద్యమానికి సంబంధించిన ప్రశ్నలను విద్యార్థులను అడిగారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాద్యాయులు రామానుజన్, ఉపాధ్యాయులు ఆనంద్‌రావు,రజిత తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు గాంధీ సినిమా వీక్షించిన 4216 మంది విద్యార్థినీ, విద్యార్థులు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త** జిల్లాలోని 7 సినిమా థియేటర్‌లలో 4216 మంది విద్యార్థినీ, విద్యార్థులు రెండవ రోజు ప్రదర్శించిన గాంధీ చిత్రాన్ని వీక్షించారని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 7 సినిమా హాళ్లలో రెండవ రోజు బుధవారం ప్రదర్శించి గాంధీ చిత్రాన్ని పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు 4049 మంది, 167 మంది టీచర్లు, మొత్తం 4216 మంది సైనిమా చూశారని, చిత్ర ప్రదర్శన సకాలంలో ఉదయం 10గంటలకు ప్రారంభించి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చేసిన ఏర్పాట్లతో తోటి విద్యార్థులతో, మిత్రులతో కలిసి వీక్షించారని తెలిపారు.



# జిల్లాలో గాంధీ చిత్రాన్ని 2884 మంది విద్యార్థులు వీక్షించారు





**- జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్.జనార్దన్‌రావు**

**కరీంనగర్ ప్రభాతవార్త:** జిల్లాలోని 6 సినిమా థియేటర్లలో గాంధీ చలనచిత్రాన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల కోసం ప్రదర్శించడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్.జనార్ధన్‌రావు తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర, శ్రీనివాస, మమత థియేటర్‌లలో, హుజరాబాద్‌లో నటరాజ్, జమ్మికుంటలోని అన్నపూర్ణ, మురళి థియేటర్లలో గాంధీ చిత్రాన్ని ప్రదర్శించగా 2884 మంది విద్యార్థులు వీక్షించినట్లు ఆయన తెలిపారు. గాంధీ చిత్రం వీక్షించే విద్యార్థుల కోసం మండల విద్యాశాఖ అధికారులకు, ప్రధానోపాధ్యాయులకు పలు ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు.

# రసవత్తరంగా సాగిన క్రికెట్ పోటీలు





**- క్రీడా స్ఫూర్తి నింపిన అల్ఫోర్స్ ఇండిపెండెన్స్‌డే క్రికెట్ చాంపియన్ షిప్**

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ పాఠశాలలో 5 నుండి 10వ తరగతి విద్యార్థులకు స్నేహపూర్వకంగా ఏర్పాటు చేసినటువంటి అల్ఫోర్స్ ఇండిపెండెన్స్ డే క్రికెట్ ఛాంపియన్ షిప్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. అనంతరం వారి టీం సభ్యులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడల ద్వారా విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు, ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చని, తద్వారా చదువుపట్ల ఆసక్తి పెరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకొని లక్ష్యసాధనకై కృషి చేయాలని సూచించారు. రసవత్తరంగా కొనసాగిన ఈ పోటీలలో ప్రాథమిక, ఉన్నత పాఠశాల విభాగాలలో తేజస్ విభాగం విద్యార్థులు చాలా అత్యుత్తమంగా టీమ్ స్ఫూర్తిని ప్రదర్శించి ప్రథమ స్థానంలో నిలిచారని, త్వరలో ఎస్‌జిఎఫ్ వారు నిర్వహించబోయే వివిధ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీలలో సుమారు 550 మంది విద్యార్థులు పాల్గొని, వారి శైలిని ప్రదర్శించారు. పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయమ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మోకాలు మార్పిడి శ్త్రస చికిత్సలో ఆధునాతన పద్ధతి రోబోటిక్

**- డాక్టర్ సునీల్ దాచేపల్లి**


**కరీంనగర్ హెల్త్ ప్రభాతవార్త:** మారుతున్న కాలానికి అనుగుణంగా వైద్య విధానంలో ఆధునాతన విధానాలు ఉపయోగిస్తూ పేషెంట్లకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు హైదరాబాద్ యశోధ హాస్పిటల్‌కి చెందిన ప్రముఖ ఆర్థోపెడిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్, ఆర్థోస్కోపిక్ సర్జన్ డాక్టర్ సునీల్ దాచేపల్లి తెలిపారు. బుధవారం కరీంనగర్ పట్టణంలోని యశోద హాస్పిటల్‌లో డాక్టర్ సునీల్ దాచేపల్లి విలేఖరుల సమావేశం నిర్వహించి, మోకాలు మార్పిడిలో ఉపయోగిస్తున్న ఆధునాతన పద్ధతులు, రోబోటిక్ విధానం గురించి వివరించారు. యశోద హాస్పిటల్స్‌లో మోకాలు మార్పిడిలో రోబోటిక్ ట్రీట్‌మెంట్ పద్ధతి ద్వారా పేషెంట్స్‌కి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. మెకాళ్ల నొప్పులకు దీర్ఘకాలిక పరిష్కారమే లక్ష్యంగా ట్రీట్ మెంట్ అందిస్తున్నామని వెల్లడించారు. కీలు మార్పిడి, మోకాలి ఆపరేషన్‌పై ఉన్న అపోహలు పేషెంట్స్ పెట్టుకోవద్దన్నారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా కేవలం మూడు రోజులు ఆపరేషన్ తర్వాత ఇంటికి వెళ్ళవచ్చని తెలిపారు. జాయింట్ రీప్లేస్ మెంట్ అనేది లైఫ్ చేజింగ్ ఆపరేషన్ అని చెప్పారు. యశోద జాయింట్ రీప్లేస్ మెంట్ సర్జరీలో సక్సెస్ రెట్ ఎక్కువ ఉందన్నారు. రోబోటిక్ మోకాలి మార్పిడి శాస్త్రచికిత్స తర్వాత పేషెంట్ మూడు గంటలలోపు నడవడానికి సహాయపడుతుందన్నారు. సాధారణంగా ఆపరేషన్ తర్వాత కోలుకోవడానికి ఎక్కువ సమయం పడుతుందని అపోహతో మోకాలు రీప్లేస్‌మెంట్ చేయించుకోవడానికి వెనుకాడతారని అభిప్రాయం వ్యక్తం చేశారు. రోబోటిక్ సర్జరీ విధానంతో పేషంట్స్‌కి తక్కువ నొప్పి ఉంటుందన్నారు. కరీంనగర్‌లోని యశోద ఆసుపత్రులలో ప్రతి మూడవ మంగళవారం కీలు, మోకాలి నొప్పులతో బాధపడుతున్న వ్యక్తులకు అవసరమైన చికిత్స అందించడం కోసం తన సేవలను అందిస్తామని ఆయన వెల్లడించారు. అన్ని రకాల మోకాళ్ల నొప్పులకు సర్జరీ



అవసరం లేదని, మొదటి రెండు, మూడు దశలను మందులు, ఇంజెక్షన్‌లతో నయం చేయవచ్చని చెప్పారు. పేషంట్ పూర్తిగా వారి పనులు చేసుకోవడానికి వీలుకానప్పుడు మాత్రమే యశోధ హాస్పిటల్‌లో సర్జరీకి వెళ్లమని చెప్తామని అన్నారు. ఆర్థరైటిస్ నొప్పులను నివారించడానికి ప్రజలు క్రమం తప్పకుండా నడవడం, వ్యాయామాలు చేయాలని ఆయన సూచించారు. మోకాళ్ళ నొప్పులకు పెయిన్ కిల్లర్స్ వాడితే మూత్రపిండాలపై ప్రభావం చూపుతుందన్నారు. హైదరాబాద్‌లో తక్కువ ధరకే రోబోటిక్ విధానం ద్వారా మోకాలి మార్పిడి చేయించుకోవడానికి విదేశాల నుంచి రోగులు వస్తున్నారని, హైదరాబాద్ మెడికల్ టూరిజంగా మారిందన్నారు. ఇటీవలే కరీంనగర్ పట్టణానికి చెందిన ఆకుల రాజేశ్వరి అనే మహిళకు, రోబోటిక్ మోకాలి మార్పిడి శాస్త్రచికిత్స చేసినట్లు తెలిపారు. రోబోటిక్ విధానంలో మోకాళ్ల మార్పిడి తర్వాత ఎలాంటి నొప్పులు లేవని, ప్రస్తుతం నడుస్తున్నానని రాజేశ్వరి స్పష్టం చేశారు. ఈ విలేఖరుల సమావేశంలో యశోద హాస్పిటల్స్ డాక్టర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు మార్గమధ్యలో పగిలిన డ్రైనేజీ పైపు

**- ప్రమాదకరంగా ఉన్నా పట్టింపులేదంటు ధ్వజం**



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండల కేంద్రంలోని గాంధీ రోడ్ మార్గంలో మండల ప్రధాన కార్యాలయాల వైపుకు వెళ్ళే ప్రధాన దారిలో నడి రోడ్డుకు మధ్యలో డ్రైనేజీ పైపు పగిలి గొయ్యిగా ఏర్పడి ప్రమాదకరంగా మారింది. ఆదమరిచి వెళ్ళే క్రమంలో గొయ్యిలో కాలు పడితే విరగడంతో బాటు, వాహనాల చక్రాలు కూడా అదుపు తప్పి అందులో పడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామంటూ బాధితులు ప్రభాతవార్తతో ఆరోపిస్తున్నారు. నిత్యం ఇదే దారి గుండా వెళ్ళే మండల ఉన్నత అధికారులు, ప్రజాప్రతినిధులు చూసి చూడనట్లు వెళ్ళడం గమనార్హం. స్థానిక పంచాయితీ కార్యదర్శి చొరవ తీసుకొని సదరు గొయ్యిని పూడ్చాలని మండల ప్రజలు, గ్రామస్థులు కోరుతున్నారు.

కరీంనగర్ వార్త

# కాంట్రాక్టు ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగులు ఉండరని, అందరిని రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి కాంట్రాక్టు ఏఎన్ఎంలను వెంటనే రెగ్యులర్ చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని జిల్లా కలెక్టరేట్ ముందు సమ్మె చేస్తున్న శిబిరాన్ని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ పక్షాన సంఘీభావాన్ని, మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ.. కరోనా కష్టకాలంలో ప్రజలకు అండగా నిలబడి ధైర్యాన్ని ఇచ్చి సేవలు చేసిన ఏఎన్ఎంల పట్ల నిర్లక్ష్యం తగదు అన్నారు. ఏఎన్ఎంల సమస్యల పట్ల సానుకూల దృక్పథంతో ఆలోచించి సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఏఎన్ఎంలు చేసే ఆందోళన పోరాటాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సిపిఎం పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

# ఓటర్ల అవగాహనకై ఈ నెల 19న 5కే రన్


**- తహాశీల్దార్ ఇప్ప నరేందర్**



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం "ఐ ఓట్ ఫర్ ష్యూర్" అనే నినాదంతో ఈ నెల 19వ తేదీ శనివారం రోజున ఉదయం 6గంటలకు, స్థానిక బస్టాండు నుండి పాంబండ వరకు, తిరిగి మరల పాంబండ నుండి బస్టాండు వరకు 5కే రన్ నిర్వహిస్తున్నట్లు తహాశీల్దార్ ఇప్ప నరేందర్ తెలిపారు. ఓటరు అవగాహన నిమిత్తం ఏర్పాటు చేయబోవు ఇట్టి 5కే రన్‌కు కావాల్సిన ఏర్పాట్ల నిమిత్తం రెవెన్యూ కార్యాలయంలో బుధవారం రోజున ఏర్పాటు చేసిన మండల స్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో తహాశీల్దార్ మాట్లాడుతూ చిగురుమామిడి మండల పరిధిలోని ఓటర్ల అవగాహన కల్పించటానికి గాను 5కే రన్ (అయిదు కిలోమీటర్లు) నిర్వహించుటకు స్థానిక ప్రజా ప్రతినిధులు, సమస్త శాఖల అధికారులు, సిబ్బంది, పుర ప్రముఖులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువజన సంఘాలు తదితరులు పాల్గొని విజయవంతం చేయాలని ఏఈఆర్ఓ అండ్ తహాశీల్దార్ కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సామల రాజేష్, మెడికల్ ఆఫీసర్ డా: ప్రత్యూష, మండల పరిషత్ సూపరింటెండెంట్ ఎండీ ఖాజా మొయినొద్దిన్, రెవెన్యు ఇన్స్‌పెక్టర్లు రాజు, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బాచి కార్టూన్ పోటీల్లో కోరుట్ల వాసికి బహుమతి

**కోరుట్ల, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయవాడ బాలోత్సవ్ భవన్‌లో హాస్య మాసపత్రిక హాస్యానందం ఆధ్వర్యంలో ప్రముఖ కార్టూనిస్టు, హైకోర్టు న్యాయవాది బాచి అమ్మ అన్నం భాగ్యవతి పేరుపై నిర్వహించిన రాష్ట్ర స్థాయి బాచీ కార్టూన్ పోటీల్లో కోరుట్ల వాసి ద్యావన్‌పల్లి శంకర్ ప్రత్యేక బహుమతి సాధించాడు. ఈ పోటీల్లో రెండు తెలుగు రాష్ట్రాల నుండి సుమారు 2వందల మంది కార్టూనిస్టులు పాల్గొనగా, పట్టణానికి చెందిన శంకర్ వేసి కార్టూన్ అందరికీ ఆకట్టగా, ప్రత్యేక బహుమతి లభించింది. మంగళవారం జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రముఖ హాస్యనటుడు డాక్టర్ గుండు సుదర్శనం చేతుల మీదుగా ప్రశాంసాపత్రం, నగదు బహుమతి అందుకున్నారు.



# నేటి నుండి కొండగట్టులో శ్రావణ సప్తహ ఉత్సవాలు

మల్యాల, ప్రభాత వార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో నేటి నుండి శ్రావణ సప్తహ ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈనెల 23 వరకు జరిగే సత్తా ఉత్సవాల సందర్భంగా ఆలయంలో శ్రీ స్వామి వార్లకు ప్రత్యేక పూజలు అభిషేకాలు, హనుమాన్ చాలీసా, సుందరకాండ పారాయణం, విష్ణు సహస్రనామ పారాయణం తో పాటు పలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో టంకశాల వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా 17 నుండి 23 వరకు జరిగే శ్రావణ సప్తహ ఉత్సవాల పూజా కార్యక్రమ వివరాలను ఆయన వెల్లడించారు. 17న వాసుదేవ పుణ్యాహవచనం, రక్ష బంధనం, ఆంజనేయ స్వామికి పంచామృత అభిషేకం, తులసీదల అర్చన, వెంకటేశ్వర స్వామి అమ్మవారికి అభిషేకం, అర్చన, 18న శ్రీ స్వామివారికి పంచామృత అభిషేకం, మల్లెలతో సహస్ర నామార్చన, వెంకటేశ్వర స్వామి వారికి అమ్మవారికి అభిషేక, అర్చన, కుంకుమార్చన, ఒడిబియ్యం, 19న శ్రీ స్వామివారికి మొదటి శనివారం చందన పూజ, విశేష అభిషేకం, తమలపాకుల అర్చన, వెంకటేశ్వర స్వామికి అమ్మవారికి ఆలయంలో అభిషేక అర్చన, 20న శ్రీ ఆంజనేయ స్వామివారికి పంచముఖ కవచ పారాయణ అభిషేకం, చామంతుల అర్చన, 21న శ్రావణ శుద్ధ పంచమి, నాగపంచమి సందర్భంగా గులాబీ అర్చన, నాగేంద్రుడికి ప్రత్యేక అభిషేకం, 22న చందన పూజ అభిషేకం, బిల్వదల సహస్రనామార్చన, 23న శ్రీ స్వామివారికి 108 అష్టోత్తర కళాభిషేకం, సహస్రనామార్చన, సాయంత్రం సహస్ర దీపాలంకరణ, గరుడ వాహన సేవ, మహత ఆశీర్వాచనం నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. భక్తులు హజరై ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

# గృహలక్ష్మి పేరుతో మోసం చేయాలని చూస్తున్న ప్రభుత్వం

జమ్మికుంట, ప్రభాత వార్త:

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు గాలికి వదిలేసి గృహలక్ష్మి పథకం పేరుతో మళ్ళీ పేద ప్రజలను మోసం చేయాలని ప్రభుత్వం చూస్తుందని హుజురాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సజ్జద్ అహ్మద్ ఆరోపించారు. జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... అభివృద్ధి అంటే మాయమాటలు చెప్పి మభ్యపెట్టి భ్రమంలో ఉంచి ప్రజలను మోసం చేయడమేనా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మీరు ప్రజలకు ఇచ్చిన హామీలు ఎన్ని నెరవేర్చారని, ఇంకా ఎన్ని నెరవేర్చావలసి ఉందని ఆయన స్థానిక నేతలను ప్రశ్నించారు. హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలో గతంలో ఇచ్చిన మరో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు గాలికి వదిలేసి గృహలక్ష్మి పథకం పేరుతో అమాయక ప్రజలను మోసం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హుజురాబాద్ నియోజకవర్గంలో గత ఉప ఎన్నికల్లో గెలిచినప్పటి నుండి స్థానిక ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నుండి హుజురాబాద్ నియోజకవర్గానికి ఎన్ని ఇండ్లకు కేంద్రం నిధులు ఎన్ని ఖర్చు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఫోటోల్లో ఫోజులకు కాగితాలకే పరిమితమైన మీ అభివృద్ధి వాస్తవంగా ఎందుకు చేయట్లేదో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు.



ఇండ్లు లేక అల్లాడుతున్న నిరుపేద ప్రజలతో కలిసి నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆక్రమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శులు పోడేటి బిక్షపతి, చిట్యాల శంకర్, ఎస్టి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సూర్య, హరీష్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీధర్ పాల్గొన్నారు.

# ఒంటిపై కిరోసిన్ పోసుకుని మహిళ ఆత్మహత్యాయత్నం

### - ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్న కౌన్సిలర్ శ్రీపతి నరేష్

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన కందుకూరి రమాదేవి (45) అనే వివాహిత మహిళ ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలిపారు. గమనించిన ఇరుగుపోరుగు వారు ఆయనకు సమాచారం అందించడంతో ఆయన వెంటనే స్పందించి అంబులెన్స్ ను రప్పించి హుటాహుటినా అంబులెన్స్ లో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించాలని వైద్యులు సూచించారని తెలిపారు. మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆపద ఉన్నదని తెలిసిన వెంటనే స్పందించే మంచి మనసున్న కౌన్సిలర్ శ్రీపతి నరేష్ అని కాలనీవాసులు అభినందిస్తున్నారు.



ఒంటిపై కిరోసిన్ పోసుకుని గాయాల పాలైన బాధితురాలిని వెంటనే స్పందించి అంబులెన్స్ రప్పించి ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నాడు. గత నాలుగు నెలల నుండి తల్లి గారి ఇంట్లో ఒంటరిగా ఉండి ఒంటరితనం భరించలేక వేదనకు గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఉండవచ్చని కాలనీవాసులు చర్చించుకుంటున్నారు. పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు.

# పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్

వీణవంక, ప్రభాత వార్త:



సిఎం కేసీఆర్ పథకాల పేరుతో ప్రజలను మభ్య పెడుతూ మోసం చేస్తున్నడని జిల్లా బిజెపి అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. రాష్ట్ర బిజెపి శాఖ పిలుపు మేరకు బుధవారం వీణవంక మండలంలోని వల్భాపూర్, నర్సింగాపూర్ గ్రామాల్లో పల్లెబాట కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని వార్డుల్లో పర్యటించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా మోసం చేసిన పలు సంక్షేమ పథకాలకు సంబంధించి అర్హులైన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ.... బిఆర్ఎస్ గొప్పగా చెప్పుకునే సంక్షేమ కార్యక్రమాలకు ప్రధాన ఆధారమైన రేషన్ కార్డులు అందించకుండా ప్రజలను ఇన్నేళ్ళుగా మోసం చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన పథకాలకు అర్హులైన వారికి మంజూరీ కాకపోవడం, అర్హులైన వారందరికి భరోసా కల్పించడానికి పల్లె బాట కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అర్హులైన వారందరి నుండి దరఖాస్తులు తీసుకుని ప్రభుత్వానికి సమర్పిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నర్సింహ రాజు, అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు ఆదిరెడ్డితో పాటు పాల్గొన్నారు.

# దేవాదాయ ధర్మాధాయ శాఖ దేవాలయ అర్చక, సిబ్బంది సంఘం అధ్యక్షులుగా పెద్ద సంతోష్‌కుమార్

జగిత్యాల,ప్రభాతవార్త :

దేవాదాయ ధర్మాధాయ శాఖ దేవాలయ అర్చక,సిబ్బంది సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా వొదిపర్తి పెద్ద సంతోష్ కుమార్ చార్యులు ఎన్నికయ్యారు. సంతోష్‌కుమార్ బీర్‌పూర్ టెంపుల్ విధులు నిర్వహిస్తున్నారు.



హుజూరాబాద్ వార్త

# క్రీడా పోటీల విజేతలకు బహుమతుల అందజేత

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని మల్యాల, కొడిమ్యాల మండలాల పరిధిలో గల విద్యుత్ సెక్షన్ ఉద్యోగులు, సిబ్బంది ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ (ఆపరేషన్స్) రాజిరెడ్డి, డిఎం ఆర్‌టి డిఈ రవీందర్ హాజరయ్యారు. విద్యుత్ ఉద్యోగులు స్నేహ పూర్వక క్రీడలు జరుపుకోవం, ఉద్యోగరీత్యా అలసటను తొలగించడం సమిష్టిగా సేవలను అందించేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా క్రికెట్ టగ్ ఆఫ్ వార్ పోటీలను నిర్వహించగా గెలుపొందిన విజేతలకు మల్యాల విద్యుత్ డివిజన్ ఇంజనీర్ సిహెచ్ బాలలింగం బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్యాల, రామన్నపేట, గూడూరు, కొడిమ్యాల విద్యుత్ ఏఈ లు కొమ్ము కమలేశ్వర్, వలబోజు శ్రీనివాస్, శ్రీనాథ్, రఘునాథ్ లు పాల్గొన్నారు.

# గ్రామాల్లో అభివృద్ధికి ప్రత్యేక కృషి

రుద్రంగి, ప్రభాత వార్త:



రుద్రంగి మండలంలో గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నామని జడ్పిటిసి గట్ల మీనయ్య అన్నారు. బుధవారం రుద్రంగి మండలం మానాల గ్రామంలో జడ్పి నిధులు మంజూరు కాగా బోర్ బావికి వైస్ ఎంపిపి పీసరి భూమయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దేగావత్ తిరుపతి, స్థానిక నాయకులతో కలిసి జడ్పిటిసి గట్ల మీనయ్య భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలో భాగంగా ఇప్పటికే చాలా కుల సంఘాలకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. రానున్న కాలంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు సహకారంతో ఎంపిపి, జడ్పి నిధులతో మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పీసరి భూమయ్య, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కంటే రెడ్డి, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు దయ్యాల కమలాకర్, నాయిని రాజేశం, బిఆర్ఎస్ నాయకులు గంగం మహేష్, మంచె రాజేష్, బాధనవేణి రాజారం, బండారి నర్సయ్య, లక్కాకుల రమేష్, బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సమస్యలపై ఆందోళన కార్యక్రమాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి కార్మికుల సమస్యలపై ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.విశ్వనాథ్ తెలిపారు. స్థానిక తిలక్ నగర్‌లోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో రీజియన్ కమిటీ సమావేశం జరిగింది. రీజియన్ కార్యదర్శి ఈదునూరి రామక్రిష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల ప్రధాన సమస్యలపై ఈ నెల 17 నుంచి 25 వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలు, గనుల మేనేజర్లకు, డివిజన్‌లోని జనరల్ మేనేజర్లకు మెమోరండం ఇవ్వాలని తీర్మాణించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఈదునూరి రామక్రిష్ణ ప్రసాద్, సంపత్, మురళీ, వెంకన్న, ఐలయ్య తదితరులున్నారు.

# రామగుండంలో కాంగ్రెస్‌కు గట్టి షాక్

- కాంగ్రెస్ సీనియర్ నేతలు తోట వేణు, సమ్మెట స్వప్న, మాజీ కౌన్సెలర్ తోట అనసూయతో సహా 400 మంది బిఆర్ఎస్ చేరిక
60 ఏళ్ల పాలనతో తెలంగాణను భ్రష్టు పట్టించిన కాంగ్రెస్
- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండంలో కాంగ్రెస్ పార్టీ గట్టి షాక్ తగిలింది. పార్టీ సీనియర్ నాయకులైన తోట వేణు, సమ్మెట స్వప్న, మాజీ కౌన్సెలర్ తోట అనసూయతోపాటు 400 మంది బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సమక్షంలో మంగళవారం రాత్రి గోదావరిఖని పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో వారు బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే చందర్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో వారితోపాటు ప్రముఖంగా శనిగరపు శారద, అడ్డూరి రాణి, మరో 400 మంది ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన అంటేనే అంధకారమని అన్నారు. అసమర్ధ పాలనకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. 60ఏళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రాంతాన్ని భ్రష్టు పట్టించారని, యావత్ దేశం సిఎం కెసిఆర్ పాలనను కోరుకుంటుందని అన్నారు. గత ప్రభుత్వాలు 60 ఏళ్ల పాలించినప్పటికీ తెలంగాణ మాత్రం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని అన్నారు. ప్రజలు పేదరికంలోనే జీవనం కొనసాగించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సిఎం కెసిఆర్ ప్రజలను అభివృద్ధి, సంక్షేమం దిశగా అడుగులు వేయించారని అన్నారు. కేవలం 9 ఏళ్ల పాలనలోనే తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దిన సిఎం కెసిఆర్ పాలనను ప్రజలు కోరుకుంటున్నారని, సిఎం కెసిఆర్ సంక్షేమ పథకాలు దేశ ప్రజలను ఆకర్షించాయని, ఆయన పాలనను దేశంలో అన్ని ప్రాంతాల ప్రజలు ఆహ్వానిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రానికి పట్టిన శని అని అన్నారు. రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించేందుకు మళ్లీ కాంగ్రెస్ నాయకులు ప్రజల ముందుకు వస్తున్నారని అన్నారు. చైతన్యవంతమైన తెలంగాణ ప్రజలు వారిని నమ్మి మళ్లీ మోసపోయే పరిస్థితుల్లో లేరని అన్నారు. రామగుండం ప్రజానీకం కోసం ఎల్లవేళలా సేవ చేయడానికి తాను నిత్యం అందుబాటులో ఉంటానని, తనవంతు సహాయ, సహకారాలు అందిస్తానని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బాలరాజ్‌కుమార్, సాగంటి శంకర్, నాయకులు తోడేటి శంకర్ గౌడ్, మెతుకు దేవరాజ్, పిల్లి రమేష్, తోకల రమేష్, రమ్య యాదవ్, చిట్టవేణి వేణు, గాదె శంకర్, పిల్లి రాజయ్య తదితరులున్నారు.



పెద్దపల్లి వార్త

## సిఐని సన్మానించిన టిబిజికెఎస్ ఆర్జీ 3 బ్రాంచి సెక్రటరీ


యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్‌ను టిబిజికెఎస్ ఆర్జీ 3 బ్రాంచి సెక్రటరీ డాక్టర్ జక్కుల దామోదర్ సన్మానించారు. బుధవారం పోలీస్ స్టేషన్‌లో సిఐని కలిసి పూలబొకే అందజేసి, శాలువా కప్పి సన్మానించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దామోదర్ మాట్లాడుతూ అనతి కాలంలోనే అందరి అధికారుల మన్ననలు పొందుతూ, ప్రజల సమస్యలపై వెనువెంటనే స్పందిస్తూ, విశిష్ట సేవలు అందిస్తున్న సిఐకి ఉత్తమ సేవా ప్రశంసాపత్రం రావడం ఎంతో అభినందనీయమని కొనియాడారు.

## అడిషనల్ కలెక్టర్‌తో సమావేశం

గోదావరిఖని/యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) జివి.శ్యాంప్రసాద్ లాల్ సింగరేణి, ప్రభుత్వ అధికారులతో భూ సేకరణ, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ తదితర విషయాలపై బుధవారం ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ పెద్దపల్లి ఎం.శ్రీనివాస్, ఆర్జీఓ కార్యాలయం మంథని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రవీందర్, రామగిరి తహశీల్దార్ బి.రాంచందర్ రావు, ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్, ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్, ఆర్జీ 3 జిఎం సుధాకర్ రావు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సింగరేణికి సంబంధించిన భూసేకరణ విషయాలపై సుదీర్ఘంగా చర్చించి, భూ సేకరణ, ఆర్అండ్ఆర్, ఇతర అంశాలపై వివరంగా చర్చించి వివిధ రెవెన్యూ శాఖలతో ఈ నెల 1వ తేదీన జరిగిన చివరి సమావేశంలో ఆమోదించిన పనుల స్థితిగతులపై సమీక్ష చేశారు. వారి వెంట సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, డిప్యూటీ మేనేజర్ సురేష్ బాబు, ఆర్జీ 1, 3 ఏరియాల ఎస్టేట్స్ అధికారులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీ 2 ఏరియాను సందర్శించిన జిఎం సిపిఅండ్‌పి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి జిఎం సిపి అండ్‌పి జక్కం రమేష్ ఆర్జీ 2 ఏరియాను జిఎం ఎ.మనోహర్‌తో కలిసి బుధవారం సందర్శించారు. జిఎం ఛాంబర్‌లో ఓసిపి 3 అధికారులతో సమావేశం అయ్యారు. ఓసిపి 3 ప్రాజెక్ట్ సర్వే మ్యాప్ ద్వారా గని పని స్థలాలను పరిశీలించి, ఉత్పత్తిపై అధికారులతో సమీక్షించారు. బొగ్గు ఉత్పత్తి, ఓబి తొలగింపు వివరాలను తెలుసుకొని, అధిక వర్షాల వల్ల ఉత్పత్తి తగ్గినందున వల్ల పెరుగుదలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తగు సూచనలు చేశారు. అలాగే ఓసిపి 3 వ్యూపాయింట్ ద్వారా పని స్థలాలను పరిశీలించారు. సమావేశంలో ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఏరియా సర్వే అధికారి బుక్య దేశాయి, డివైఎస్ఎస్ఓ నర్సింగ రావు, సీనియర్ సర్వే అధికారి చంద్రమౌళి తదితరులున్నారు.

## విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలి

ముత్తారం, ప్రభాతవార్త.



విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డిటిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బి.శ్యాం డిమాండ్ చేశారు. ముత్తారం మండల శాఖ డిటిఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న డిఎ, పిఆర్‌సిలు వెంటనే ప్రకటించి, తక్షణమే బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించి, విద్యా రంగం పట్ల తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని, విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల సమాజాభివృద్ధికి నష్టం కలుగుతుందని అన్నారు. అనంతరం సభ్యత్వ నమోదు చేపట్టారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జి.దేవేందర్, రాష్ట్ర కౌన్సెలర్ సిహెచ్.రాజ్‌కుమార్, జిల్లా కార్యదర్శి బి.కిరణ్ కుమార్, జిల్లా కౌన్సెలర్ జి.రవి నాయక్, మండల నాయకుడు క్రిష్ణమూర్తి తదితరులున్నారు.

## బిఆర్ఎస్ శిక్షణా తరగతులకు హాజరైన ముత్తారం మండల నాయకులు

ముత్తారం, ప్రభాతవార్త.



కరీంనగర్‌లో జరిగిన మంథని నియోజక వర్గ బిఆర్ఎస్ శిక్షణా తరగతులకు ముత్తారం మండలం నుంచి బిఆర్ఎస్ నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో బిఆర్ఎస్ బిసి సెల్ అధ్యక్షులు సల్ల సమ్మయ్య, కమాన్‌పూర్ ఎఎంసి డైరెక్టర్లు బేధ సంపత్, పప్పు చంద్రమౌళి, ఫ్యాక్స్ డైరెక్టర్ అల్లం నిర్మల పాపయ్య, అడవి శ్రీరాంపూర్, పారుపల్లి మాజీ సర్పంచ్ దుబాసి శ్రీనివాస్, నీలం రామస్వామి, సీనియర్ నాయకులు నీలం అంజిబాబు, స్వామి, ఓడేడు గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు నరెడ్ల రమేష్, ఉప సర్పంచ్ దేవనూరి భాను తదితరులున్నారు.

## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- ప్రజా సేవ చేయడమే మా లక్ష్యం
- చల్మెడ వైద్య విజ్ఞాన సంస్థ చైర్మన్ లక్ష్మి నర్సింహా రావు

చందుర్తి, ప్రభాతవార్త.



గ్రామీణ ప్రాంతంలో నిరుపేదలకు వైద్య సేవలు అందించడమే మా లక్ష్యమని చల్మెడ వైద్య విజ్ఞాన సంస్థ చైర్మన్ చల్మెడ లక్ష్మి నర్సింహా రావు అన్నారు. బుధవారం చందుర్తి మండలంలోని జోగాపూర్ గ్రామంలో కరీంనగర్ చల్మెడ ఆనంద రావు ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆసుపత్రి చైర్మన్ చల్మెడ లక్ష్మీనర్సింహా రావు పాల్గొని మాట్లాడుతూ తమ ఆసుపత్రి ద్వారా వైద్యులు ఇంటింటా సర్వే నిర్వహించి, దాదాపు 2వేల మందికి వైద్య పరీక్షలు చేసినట్లు తెలిపారు. కొంత మంది ప్రజలు బిపి, షుగర్ వ్యాధితో బాధ పడుతున్నారని, అలాగే మరికొంత మంది కంటి సమస్యలు, గుండె సమస్యలతోపాటు బాధ పడుతున్నట్లు గుర్తించామని అన్నారు. ఆపరేషన్ సర్జరీలు అవసరం ఉన్న వ్యక్తులను బస్‌లో చల్మెడ ఆసుపత్రి కరీంనగర్‌కు పంపించి ఉచితంగా చికిత్స అందిస్తామన్నారు. రాజకీయాల కోసం వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం లేదని, ప్రజలకు ఉచితంగా వైద్యం అందించాలని శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎప్పుడూ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసిన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరానికి 235 మంది హాజరు కాగా, 70 మందిని చల్మెడ ఆసుపత్రికి వైద్యం నిమిత్తం తరలించడం జరుగుతుందని అన్నారు. ఎముకలు, కంటికి సంబంధించి, గుండె, చెవి, ముక్కు, గొంతు, సంబంధిత పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, కెడిసిసిబి డైరెక్టర్ జలగం కిషన్ రావు, ఎంపిటిసి మ్యాకల గణేష్, సర్పంచ్ మ్యాకల పర్శ రాములు, నాయకులు గంధ్ర లక్ష్మణ రావు, చిలువేరు రవి, హైమద్, పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం కట్టలింగంపేట గ్రామానికి చెందిన బురుక కొమురమల్లయ్య గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని జడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి తదితరులు మంగళవారం పరామర్శించారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరనేని అంజన్ రావు, ఎల్లా దశరథం, ఆవారి రమేష్, కోరుట్ల చంద్రయ్య, ఆవారి మనోహర్, పులి సత్యం గౌడ్, మారుపాక పరశ రాములు, ముద్దల తిరుపతి, ఇరుమల్ల భూమయ్య, ఆదరవేణి రాములు, మ్యాకల ప్రవీణ్, గుడిపల్లి హరీష్, నవీన్, నాగరాజు, రాజు తదితరులున్నారు.

# కుల వృత్తులను ప్రోత్సహిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

**- చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్**

గంగాధర ప్రభాతవార్త:


తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక కులవృత్తులను ప్రోత్సహిస్తూ నా ప్రభుత్వాలలోతెలంగాణ రాష్ట్రం ఏకైక ప్రభుత్వమని అన్నారు. చొప్పదండి నియోజక వర్గంలోని గంగాధర, రామడుగు, చొప్పదండి, మల్యాల, కొడిమ్యాల మండలాలకు సంబందించిన బిసి బందు లబ్దిదారులకు చెక్కులను బూర్గుపల్లి తన క్యాంపు కార్యాలయంలో పంపిణి చేశారు. ఈసందర్బంగా వారు మాట్లడుతూ చావు నోట్లో తలపెట్టి బరిగేసి నిలబడి కెసిఆర్ రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. కులవృత్తులు అంతరించి పోతున్నాయని ప్రోత్సహిస్తున్నారని అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో 9 ఏళ్లలో ఎన్నో అద్భుతాలు సృష్టించిందని, దళితులకు దళితబందు, బిసిలకుబిసి బందు, ద్వారా ఆర్థికంగా అభివృద్ది చెందెలా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ అని అన్నారు. కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, రజక, నాయిబ్రాహ్మణ, విశ్వ బ్రాహ్మణ కుల వృత్తుల ఎదుగుదలకు 1 లక్ష రూపాయల బిసి బందు తోడ్పడుతుం దని అన్నారు. గత పాలకులు చేతిలో కుల వృత్తులు మట్టిలోకలిసిపోయాయని తెలంగాణ రాష్ట్రం సంక్షేమం అభివృద్ది లోదేశంలోనే నెంబర్‌వన్‌గా



ఎదిగిందనిఅన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన రైతుబందు, రైతుబీమా, ప్రతి ఎకరాకు నీరు అందించడం వలనే భూమి విలువలు పెరిగాయని అన్నారు. రైతును రాజు చేస్తున్న రైతు బందావుడు కెసిఆర్అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల ప్రజా ప్రతినిధులు అధికారులు, లబ్దిదారులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

# జ్ఞాన సరస్వతి ఆలయంలో వైభవంగా పూజలు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో అధికమాసం సందర్బంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యుల ఆద్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జ్ఞాన సరస్వతి మాతాకు, లక్ష్మిదేవికి, లలితదేవికి భక్తులు 33 రకాల ప్రసాదాలను 33 రకాల పువ్వులను తీసుకువచ్చి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. జ్ఞాన సరస్వతి ఆలయ ప్రధాన అర్చకులు సింహచలం జగన్ మోహన్‌స్వామి, శ్రీ బాష్యం నవ్యకుమార్‌లు వేద మంత్రోచ్చారణ తో అమ్మవార్లకు పూజా కార్యక్రమాలను నిర్వహించి 33 రకాల ప్రసాదాలను, 33 రకాల పువ్వలను సమర్పించి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈసందర్బంగా హనుమాన్ సాయి భక్తజనమండలి భజన సభ్యుల గానముతో పాటలు పాడి భక్తులను భక్తిబావంలోకి తీసుకువెళ్లారు. వవారి పాటలు పరవశానికి పలువురు భక్తులు అమ్మవారి కృపకు పాత్రులైనారు. అనంతరం జ్ఞాన సరస్వతి సేవాదళ్‌సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# దళితులను దగా చేసిన కెసిఆర్

రామడుగు ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి కెసిఆర్ దళితులకు మూడెకరాల భూమి పంపిణి దళితబందు పేరుతోదగా చేశారని బిజెపి పార్టీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాలారెడ్డిఅన్నారు. బిజెపి పార్టీ జిల్లా శాఖ పిలుపు మేరకు మండల దళిత మోర్చాఅధ్యక్షులు చంటి జితేందర్ ఆద్వర్యంలో ప్రతిదళిత కుటుంబానికి దళితబంధు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, మూడు ఎకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అర్హులైన దళిత కుటుంబాల ఇంటికి వెళ్లి దరఖాస్తులను తీసుకుని ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఈ సందర్బంగా దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితులను అనేకవిధాలుగా మోసం చేసిందని దళితులకు దళితబందు, మూడెకరాల భూమి, పేదలకు అర్హులైన వారికి తక్షణం గృహలక్ష్మి పథకం కింద ఇండ్లు మంజూరు చేసి ప్రభుత్వమే అన్ని విధాల ఆదుకోవాలని ఈ సందర్బంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పొన్నం శ్రీనివాస్, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి రాము, బీజెవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి లక్ష్మణ్, బిజేపి సీనియర్ నాయకులు వెంకట్ లక్ష్మణ్, బిజేపి నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణి

రామడుగు ప్రభాతవార్త:



మండలంలోని వెదిర కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులకు కెనరాబ్యాంకు వారు ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉపకార వేతనాలను బుధవారం మంజూరు చేశారు. వాటిని వెదిరా కెనరాబ్యాంక్ మేనేజర్ ఎం. అశోక్‌కుమార్ విద్యార్థులకు అందజేశారు. పాఠశాలకు చెందిన ఆరవ తరగతి విద్యార్థి వైష్ణవి, గీతికలకు రూపాయలు 2500 చొప్పున, అలాగే 8,9,10 తరగతులకు చెందిన జెస్సీ, లతా షర్మిల లకు ఐదువేల రూపాయల చొప్పున ఉపకార వేతనాలు బ్యాంకు నుండి మంజూరు కావడం జరిగిందనిమేనేజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ పాఠశాల ప్రత్యేక అధికారి కవిత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## భోజనశాల నిర్మాణం పరిశీలన

రామడుగు ప్రభాతవార్త:

మండలంలోని గోపాల్‌రావుపేట ఉన్నత పాఠశాలలో మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా 14 లక్షల నిధులతో చెపట్టిన బోజనశాల నిర్మాణం చివరిదశకు చేరుకోగా బుధవారం ఎంఇఒ అంబటివేణుకుమార్ పంచాయితీ రాజ్ శాఖ ఏఇ సచిన్‌పరిశీలించారు. ఇక్కడ పాఠశాల అభివృద్ది కమిటి చైర్మెన్ బుర్ర సాయిల్‌గౌడ్ గోపాల్‌రావుపేట మార్కెట్ కమిటి డైరెక్టర్ కొలిపాకమల్లేశం తదితరులు పాల్గోన్నారు.

## తపస్ రాష్ట్ర మహాధర్నాను విజయవంతం చేయండి

చొప్పదండి ప్రభాతవార్త:



ఉపాధ్యాయ విద్యా రంగ సమస్యల సాధన కొరకు ఈ నెల 19న శనివారం ఇందిరాపార్క్ హైద్రాబాద్‌లో నిర్వహించే తపస్ ధర్నా కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలని తపస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నమనేని రంగరావు కోరారు. ఈ మేరకుచొప్పదండి మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు తో పాటుగా ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలైన తక్షణమే పిఆర్‌సి కమీషన్ వేసి ఐఆర్ ప్రకటించడం పదోన్నతులు బదిలిలు చెపట్టడం, పిఆర్‌సి పే స్కేల్‌లో స్కూల్ అసిస్టెంట్‌లకు ఎస్‌జిటి మద్య వేతన వ్యత్యాసాన్ని తగ్గించడం,పాఠశాలలో స్కావెంజర్ల నియామకం, పండిత్ పిఇటి అప్‌గ్రేడేషన్ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్ష ప్రధాన కార్యదర్శులు కొత్తకొండ సాయన్న, చేరాల వెంకటేశ్వర్లు, జిల్లా బాద్యులు హరిచరణ్, రంగోజు శ్రీనివాస్, సుదర్శనం, హరిత, తదితరులు పాల్గోన్నారు.

# చొప్పదండి వార్త



## సివిల్స్ ఎస్సై ఉద్యోగానికి ఎంపికైన అరుణ్‌కుమార్

గంగాధర ప్రభాతవార్త:



గంగాధర మండలంలోని మధురనగర్ గ్రామానికి చెందిన గంగాధర అరుణ్‌కుమార్ ఎస్సై ఫలితాల్లో సివిల్ ఎస్సై ఉద్యోగానికి ఎంపికైన సందర్బంగా అరుణ్‌కుమార్ ను కాంగ్రెస్ నాయకులతో కలిసి బుధవారం మెడిపల్లి సత్యం ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ గట్టి పట్టుదలతో ఉద్యోగం సంపాదించడం హర్షనియమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు పురమల్ల మనోహర్, బ్లాక్ కాంగ్రెస్అద్యక్షులు దుబ్బాసి బుచ్చయ్య, బూర్గు గంగన్న, దోర్నాల శ్రీనివాస్, ఒడ్నాల యుగ్నేష్ తదితరులు పాల్గోన్నారు.

## ఏకగ్రీవ తీర్మాణం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి మండల కేంద్రంలోని కర్ర మరియు ఇనుము పారిశ్రామిక సంఘం నాయకులతో రిటైర్డు డిప్యూటి కలెక్టర్ బైరం పద్మయ్య బ్రహ్మంగారి టెంపుల్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కుల సంఘం నాయకులతో చర్చించారు. బిఆర్ఎస్ ముఖ్యమంత్రిగా కెసిఆర్ ఉండాలని, అందరూ మద్దతు తెలుపాలని ఆయన కోరారు. కుల సమస్యలు చెప్పగానే కొద్ది రోజుల్లోనే వినోద్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లి వారిని సంఘం వద్దకుతీసుకోస్తానని, నాయకులతో కూడా చర్చించి మీ సమస్యలను తీరుస్తానని హామీ ఇచ్చారు. కర్ర మరియు ఇనుముకుల సంఘం నాయకులు అందరూ కలిసి డిప్యూటి కలెక్టర్ కు మద్దతుగా ఉంటామని కలు సంఘం పెద్దలు బిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతూ తీర్మాణం చేశారు.

## దివ్యాంగులకు పరికరాల పంపిణి

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో భారత ప్రభుత్వ సామాజిక న్యాయం, వికలాంగుల సహాయ పథకం క్రింది దివ్యాంగులకు పరికరాల పంపిణి నమోదు కార్యక్రమానికి ముఖ్య అథితిగా మండల ప్రజా పరిషత్ అద్యక్షులు చిలుక రవీందర్ ముఖ్య అథితిగా హజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వికలాంగులచేయుతకు, వారి అభివృద్ధికి సహయపడే పరికరాలు కృత్రిమ అవయవాలు ఇచ్చుటకు ప్రత్యేక కార్యక్రమాన్ని దీనిని మండలంలోని దివ్యాంగులు ఉపయోగించుకుని వారికి కావలిసిన సహయ పరికరాలు కృత్రిమ అవయవాల అవసరాల కొరకు నమోదు చేసుకోవాలని తరువాత వారిని పరీక్షించి అవసరమగు సహాయ పరికరాలు పంపిణి చేస్తారని ఇట్టి అవకాశాన్ని దివ్యాంగులు తప్పక ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ కస్తూరి, కార్యాలయ పర్యవేక్షకులు శ్రవణ్‌కుమార్, భారత ప్రభుత్వ కృత్రిమ అవయవాల తయారీ సంస్థ అధికారులు శ్వేత, శివకృష్ణ, తదితరులు పాల్గోన్నారు.

## బీసీలకు 10 లక్షల బీసి బంధు ఇవ్వాలి

### ... బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రూప్నార్ రమేష్

వాంకిడి, ప్రభాతవార్త : బీసీలందరికి 10 లక్షల బీసి సంక్షేమ బంధ ప్రకటించాలని బీసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం వాంకిడి మండలం ఇంధాని గ్రామంలో బీసి సంక్షేమ సంఘం నాయకులతోక లిసి పర్యటించారు. అనంతరం గ్రామస్థులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసిలలో చాలా వెనుకబడిన వారు నిరుద్యోగులు ఉన్నారని, వారిని ప్రభుత్వం గురించి వారికి 10 లక్షల బీసి బంధు ప్రకటించాలని అన్నారు. బీసిల సమస్యలన్నీ పరిష్కారం కావాలంటే ఖచ్చితంగా బహుజనులకి రాజ్యాధికారి రావాలని, ఆ దిశగా మనం ఇప్పటి నుండే అడుగులు వేయాలని అన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసిలు కలిసి రాజ్యాధికారం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. మహాత్మా జ్యోతిరావు పూలే అంబేకర్‌ల ఆలోచనా విధానంతో ముందుకు వెళ్లాలని, ప్రతీ ఒక్కరూ ఈ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలన్నారు. అనంతరం ఇంధాని గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను సందర్శించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి పాఠశాలకి ప్రహరీగోడ లేనందున పశువులు తిరుగుతున్నాయని అధికారులు పాఠశాలపై దృష్టిసారించి ప్రహరీ నిర్మాణానికి కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసి సంక్షేమ సంఘం నాయకులు, గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మిక కూలీ మృతి...

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



వేములవాడ అర్బన్ కాలనీకి చెందిన తోట శ్రీను(35) అనే భవన నిర్మాణ కార్మికుడు చికిత్స పొందుతూ మృతిచెందాడు. శ్రీను భవన నిర్మాణ కూలీగా పనిచేస్తున్నాడు. అతనికి తలనొప్పి రావడంతో కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి కి ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు పరామ ర్శించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట ఏఐటియుసి నాయకులు ఎల్లా దేవరాజ్, మోహన్, మల్లేశం పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ఐడల్ టీచర్ అసోసియేషన్ తరపున పాఠశాలల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ

సిర్పూర్ (టి), ప్రభాతవార్త : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని ప్రభుత్వం బాలికల ప్రాథమికోన్నత పాఠశాల ఉర్దూ మీడియం మరియు ఎంపీపీఎస్ తెలుగు మీడియం పాఠశాలలో బుధవారం రోజున ఏఐటీఏ(ఆల్ ఇండియా ఐడల్ టీచర్ అసోసియేషన్) తరపున విద్యార్థిని, విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ , మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఖిజర్ హుస్సేన్, పాఠశాల ఎస్ఎంఎస్ చైర్మన్ ఇఫ్తాత్ హుస్సేన్, ప్రధానోపాధ్యాయులు బషీరోద్దీన్, ఎంపిపిఎస్ తెలుగు మీడియం ప్రధానోపాధ్యాయులురాలు రోజా రాణి, ఏఐటీఏ సిర్పూర్ యూనిట్ అధ్యక్షులు అజీజ్ ఖాన్, ఉపాధ్యాయులు భారిక్ రావు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## యాదవులకు సరైన గౌరవం ఇచ్చే ఏకైక పార్టీ బిఆర్ఎస్

### - జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్

తంగళపల్లి, ప్రభాతవార్త : తంగళపల్లి మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్‌గా నియామకమైన బండ నర్సయ్య యాదవ్‌ను మండల యాదవ సంఘం నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా యాదవ సంఘంగా జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ బండ నర్సయ్యకు రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్‌గా అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి యాదవులు అండగా నిలవాలని యాదవులకు పిలుపునిచ్చారు. తనను ఘనంగా సన్మానించిన యాదవ సంఘం నాయకులకు బండ నర్సయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి సంతోష్ యాదవ్, యాదవ సంఘం అధ్యక్షుడు గోగు మల్లేశం యాదవ్, ప్రధాన కార్యదర్శి మందాటి తిరుపతి యాదవ్, జిల్లా యాదవ సంఘం నాయకులు గొల్ల ఐలయ్య యాదవ్, జక్కుల నాగరాజు యాదవ్, ఆత్మకూరి చంటి యాదవ్, మోతె మహేష్ యాదవ్, అరకుటి మల్లేశం యాదవ్, అరకుటి మహేష్ యాదవ్, చరణ్ యాదవ్, గోగు శ్రీనివాస్ యాదవ్, జడల శ్రీనివాస్ యాదవ్, లచ్చయ్య యాదవ్, కొమురయ్య యాదవ్ తదితరులు ఉన్నారు.

## నేటి జిల్లా సర్వసభ్య సమావేశం వాయిదా

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సర్వభ్య సమావేశంను వాయిదా వేస్తున్నట్లు జడ్పి సీఈఓ. రత్నమాల బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 17న జిల్లా కేంద్రంలోని వడ్డెపల్లి గార్డెన్స్‌లో ఉదయం 11 గంటలకు నిర్వహించాల్సి న జడ్పి సమావేశంను అనివార్య కారణాలతో వాయిదా వేస్తున్నట్లు పేర్కొన్నారు. తదుపరి తేదిని త్వరలోనే ప్రకటిస్తామని, ఈ విషయాన్ని జిల్లా గౌరవ సభ్యులు, జిల్లా అధికారులు, గమనించాలన్నారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలని రాస్తారోకో

కెరమెరి, ప్రభాతవార్త : మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికుల ఐదు నెలల పెండింగ్ జీతాలు



ఇవ్వాలని ధనోరా ప్లాంట్ వద్ద కార్మికుల రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి లోకేష్, సిఐటీయూ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ 5 నెలల పెండింగ్ జీతాలు ఇవ్వాలని, జీఓ 11,60లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గం, లింగయ్య, శ్రీకాంత్, విఠల్, భీమరాజ్, బుద్దయ్య, అంకుష్, శంకర్‌లు పాల్గొన్నారు.

## అధికారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు ఎండగట్టాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త: రాష్ట్రంలో వచ్చే ఎన్నికలలో అధికారమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడుతూ గ్రామస్థాయిలో కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతీ ఇంటికీ వివరించాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధులు లగిశెట్టి శ్రీనివాస్, చక్రధర్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. మండల బీజేపీ అధ్యక్షులు గంట అశోక్ ఆధ్వర్యంలో బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలో టిఫిన్ బయోటిక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమపథకాలు ప్రతీ ఇంటికి చేరేవిధంగా బూత్ కమిటీలను పటిష్టంచేసి రానున్న ఎన్నికలలో ప్రభుత్వం ఏర్పాటు దిశగా ప్రతీ ఒక్కరు పనిచేయాలని కోరారు. అధికారమే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేయాలన్నారు.

## ఆధైర్య పడొద్దు పార్టీ అండగా ఉండి ఆదుకుంటుంది

గంభీరావుపేట, ప్రభాతవార్త: ఆధైర్య పడొద్దు పార్టీ అండగా ఉండి ఆదుకుంటుందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కామినేని చక్రధర్‌రెడ్డి అన్నారు. గంభీరావుపేట మండల బీజేపీ నాయకుడు చిటుకుల లక్ష్మణ్ ఇటీవల ఆకస్మికంగా మృతిచెందగా వారి కుటుంబాన్ని బుధవారం పరామర్శించి కుటుంభికులకు మనోధైర్యం కల్పిస్తూ ఆర్థిక సహాయాన్ని అందచేశారు. రాష్ట్రంలోని బీజేపీ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన పార్టీ వారికి అండగా ఉండి చేయూత నిస్తుందని అన్నారు. ఆయన వెంట మండల శాఖ బీజేపీ అధ్యక్షుడు గంట అశోక్, అసెంబ్లీ కన్వీనర్ మల్లారెడ్డి, ముస్తాబాద్ మండల శాఖ అధ్యక్షులు కార్తీక్‌రెడ్డి, చికోడు సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, నాయకులు సంతోష్‌రెడ్డి, పత్తి స్వామిరాజ్, వార్డు సభ్యులు రాజిరెడ్డి, మేకర్తి శ్రీనివాస్, పర్శాగౌడ్, విగ్నేష్‌గౌడ్, శ్రీనివాస్, బాలరాజు, రమేష్, దేవరాజులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లోకి జోరుగా వలసలు

దేవరకొండ,16ఆగష్టు,ప్రభాతవార్త: అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి బిఆర్ఎస్ గెలుపు ఖాయం అని దేవరకొండ శాసన సభ్యులు, నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చింతపల్లి మండలం హరిజనపురంకు చెందిన 100మంది ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారికి ఆయన గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నారని అన్నారు. కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. తెలంగాణలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి పథకాలు అమలు అవుతున్నాయని , ఆఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కిందని కొనియాడారు. దేశ ప్రజలు కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ముధోల్ తహసిల్దార్‌కు సన్మానం

ముధోల్, ప్రభాతవార్త : ముధోల్ మండల నూతన తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ మొహమ్మద్ అతిక్ ఉద్దీన్‌ను ముధోల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సంఘం సభ్యులు బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహసిల్దార్‌ను శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముధోల్ ప్రింట్ అండ్ మీడియా సంఘం అధ్యక్షులు చాత రాజు దుర్గాప్రసాద్, గౌరవ అధ్యక్షులు మురళీగౌడ్, సభ్యులు సుభాష్ జారికోటే తిరుపతి గౌడ్, బషీర్ విజయ్, పవన్, నాగేష్, రాహుల్, నాగేష్, నాగేష్ పాంచాల్ తదితరులు పాల్గొన్నారు.



## సెల్ టవర్‌ను నిలిపివేయాలి

కొండమల్లేపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గుమ్మడవెల్లి గ్రామపంచాయితీలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్‌ను నిలిపివేయాలని స్థానిక గ్రామ యువ కులు ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా సెల్ టవర్ల వల్ల వచ్చే రేడియేషన్ తోటి గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు, ముసలి వాళ్లకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ఈసెల్ టవర్ నివాసాల మధ్యన ఏర్పాటుకు అనుమతి ఇవ్వొద్దని గ్రామ సెక్రటరీ శ్రావణ్ కుమార్‌కు స్థానిక యువకులు వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. వినతిపత్రాన్ని అందజేసిన వారిలో బొద్దుపల్లి అనిల్ కుమార్, పి.యాదయ్య, నరసింహ, లక్ష్మణ్ తదితర యువకులు పాల్గొన్నారు.

# మంథని అధికార పార్టీలో అసమ్మతి రాగం

**- ఇంఛార్జీ వైఖరిపై నిరసన గళం**

మంథని - ప్రభాతవార్త



మంథని నియోజకవర్గంలో గత కొంత కాలంగా నివురుగప్పిన నిప్పులా ఉన్న అధికారపార్టీ బిఆర్ఎస్‌లోని అసమ్మతి వాదులు ఒక్కసారిగా వారి నిరసన గళాన్ని విప్పారు. మరో మూడు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో అధికార పార్టీలో ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు ఉద్యమకారులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకుని మంథని నియోజకవర్గం ఇంఛార్జీ జడ్పీచైర్మన్ పుట్ట మదుకు వ్యతిరేకంగా మాట్లాడటం విశేషం. నియోజకవర్గం ఇంఛార్జీ సీనియర్లను పట్టించుకోకపోవటంతో పాటు ఉద్యమకారులను పార్టీకి దూరం చేస్తున్నాడని వారు ఆరోపణలు చేశారు. ఈ నేపథ్యంలో అసమ్మతి నాయకులు బుధవారం మంథని డివిజన్‌లోని ముత్తారంలో మాజీ ఎంపిపి నాగినేని జగన్‌మోహన్‌రావు నివాసంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో మంథని నియోజకవర్గంలోని 17 మంది సర్పంచ్‌లు, 8మంది ఎంపిటిసిలు, 18మంది మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ప్రస్తుత నియోజకవర్గ ఇంఛార్జీ తన వ్యక్తిగత ఏజెండాతో ముందుకు పోతున్నాడని సీనియర్లను, ఉద్యమకారులను కలుపుకొని పోవటం లేదని పైగా ఉద్యమకారులను అణిచివేసే కార్యక్రమాన్ని చేస్తున్నాడని వారు ఆరోపించారు. కరీంనగర్‌లో నిర వ్రహించిన కార్యక్రమానికి సీనియర్లను, ఉద్యమకారులను పిలువలేదని ముఖ్యమంత్రి కెసిఆర్‌ను విమర్శించే కదిరి కృష్ణను పిలిచాడని వారు ఆరోపించారు. మరో మూడు నెలల్లో ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో అందరికి కలుపుకపోకుండా ఇంఛార్జీ తన వ్యక్తిగత ఎజెండాతోముందుకు పోతున్నాడని ఈ విషయాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లటంతో పాటు అసమ్మతి నాయకులందరూ ముఖ్యమంత్రి కెసిఆర్, కెటిఆర్‌ను కలిసి ఇక్కడి పరిస్థితిని వివరించటం జరుగుతుందని వారు పేర్కొన్నారు. మంథని అసెంబ్లీ టికెట్ ఉద్యమకారులను, సీనియర్లను పార్టీకి దూరం పెడుతున్న ఇంఛార్జీకి కాకుండా బిసికి ఎస్సీకి ఎవరికి ఇచ్చినను తాము గెలిపించుకుంటామని వారు పేర్కొన్నారు. ఇదే విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెలుతామని వారు పేర్కొన్నారు. కాగా ఒక్కసారిగా బయటపడ్డ అసమ్మతి ముందు ముందు ఎక్కడికి దారితీస్తుందో వేచిచూడాలి.

## అక్రమ గంజాయి రవాణాను అరికట్టడండి

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని ప్రాంతంలో అక్రమంగా గంజాయి రవాణా జరుగుతుందని దీని ద్వార యువకులు, మైనర్లు మత్తుకు బానిస అవుతున్నారని వీటిపైన ప్రత్యేక నిఘాపెట్టి చర్యలు తీసుకోవాలని కోరుతూ బిజెవైఎం నాయకులు బుధవారం మంథని సిఐ సతీష్‌కు వినతిపత్రం అందించారు. గంజాయికి బానిసగా మారుతున్న యువత తమ ఉజ్వల భవిష్యత్తును చేజేతుల నాశనం చేసుకుంటున్నారని డ్రగ్స్‌కు బానిసగా మారి మానసిక రోగులుగా మారుతున్నారని దీనితో సమాజానికి కీడు జరిగే అవకాశాలు ఉన్నాయని వారు పేర్కొన్నారు. అదేవిదంగా గంజాయి వ్యవసన పరులు తల్లిదండ్రులకు గుదిబండగా మారుతున్నారని వీటికి కారణమైన గంజాయి రవాణాపైన పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. గంజాయి రవాణ జరుగకుండా అదేవిధంగా గంజాయిసేవించే వారిపైన కేసులు నమోదు చేస్తామని సిఐ తెలిపినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎడ్ల సాగర్, దాసరి శ్రవణ్, గుంటుపల్లి గురువేష్, పార్వతి విష్ణు, విరుగురాల ప్రసాద్ పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే

**- రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్**

మంథని - ప్రభాతవార్త



తెలంగాణలో మళ్లీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని కళ్లుండి చూడలేని కబోదులు కాంగ్రెస్, బిజెపి నాయకులని రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. బుధవారం కరీంనగర్‌లోని పీవిఆర్ ప్లాజాలో మంథని నియోజకవర్గం బిఆర్ఎస్ కార్యకర్తల శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరైనారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషిచేయాలని ఆయన అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్తల ఒక సైనికునిలా ముందుకు సాగాలన్నారు. 9 సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనుల ప్రజలకు వివరించాల న్నారు. ప్రభుత్వ పథ కాలతో లబ్దిపొందాలంటే అక్కడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే ఉండాలనాన్నరు. ఇతర పార్టీల నాయకులు ఉంటే ప్రయోజనం జరుగదన్నారు. మంథని నియోజక వర్గంలో పుట్ట మధు ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి పనులు జరిగాయన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులతో దూసుకపోతున్న కెసిఆర్ ప్రభుత్వమను ఎవరు అపలేరని ప్రజలు కెసిఆర్‌వెంటే ఉన్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలోని 44లక్షల ఎకరాలకు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారనే నీళ్లు అందుతున్నాయని ఆయన అన్నారు. టిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త ముందుకు సాగాల న్నారు. ఈ సమావేశంలో మంథని నియోజకవర్గం ఇంఛార్జీ జడ్పీ చైర్మన్ పుట్ట మధు, భూపాలపల్లి జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిణితో పాటు నాయకులు పాల్గొన్నారు.

## -మంథని ఎమ్మెల్యే టికెట్ పుట్ట మధూకర్‌కు ఇవ్వవద్దు

**- మంథని బిఆర్ఎస్‌లో అసమ్మతి లొల్లి - ముత్తారం పుట్ట బాధితుల సంఘం డిమాండ్**

ముత్తారం, ప్రభాతవార్త.

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మంథని ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ టికెట్ పుట్ట మధుకు ఇవ్వవద్దని పుట్ట మధు బాధిత సంఘం విజ్ఞప్తి చేశారు. బుధవారం ముత్తారం మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పుట్ట మధు బాధిత సంఘం నాయకులు మాట్లాడారు. ఈ సమావేశానికి మంథని నియోజక వర్గంలోని తొమ్మిది మండలాలకు చెందిన ఉద్యమ కారులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంథని బిఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్ పుట్ట మధుకు ఇవ్వకుండా వేరే వ్యక్తికి ఇస్తే అధిక మెజారిటీతో గెలిపిస్తామని అన్నారు. సుమారు వంద నుంచి 150 మంది ప్రజాప్రతినిధులు హాజరయ్యి ఈ సమావేశంలో పుట్ట మధూకర్‌కు టికెట్ ఇవ్వవద్దని అధిష్టానాన్ని కోరేందుకు నిర్ణయించారు. పుట్ట మధుకు తప్ప వేరే ఎవ్వరికీ ఇచ్చి తాము పూర్తి మద్ధతు ఇస్తామని అసమ్మతి నాయకులు తేల్చి చెప్పారు. మంథని నియోజక వర్గంలో ఉద్యమ కారులకు నామినేటెడ్ పోస్టులు ఇచ్చామని చెబుతున్నప్పటికీ తమను ఎన్నో అవమానాలకు గురి చేశారంటూ ఉద్యమకారులు ఆవేదన వ్యక్తం చేశారు. నియోజక వర్గ వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారుల పట్ల పుట్ట మధు వివక్ష చూపారని అన్నారు. 2007 నుంచి ఉద్యమాల్లో కొనసాగుతున్న తమ లాంటి వారు ఎందరోకూడా మానసిక వేదనకు గురవుతున్నారని అన్నారు. మంథని నియోజక వర్గంలో పుట్ట మధు ఓ నియంతలా వ్యవహరిస్తున్నాడని, అతని వ్యవహార శైలి బాగా లేదని, ఆరోపణలు ఉన్న వ్యక్తిని గెలిపిస్తే బాగుండదని, ఈ విషయంపై అధిష్టానంను కలిసి తెలియజేయడం జరుగుతుందని నాగినేని జగన్మోహన్ రావు తెలిపారు. ఈ సమావేశంలో రామగిరి ఎంపిపి ఆరెల్లి దేవక్క కొంరయ్య గౌడ్, మాజీ జడ్పిటిసి



నాగినేని జగన్మోహన్ రావు, మహాదేవ్‌పూర్ ఎంపిపి రాణిబాయి, సీనియర్ నాయకులు మైదం వరప్రసాద్, రామారావు, సర్పంచ్‌లు సముద్రాల రమేష్, సిరికొండ బక్కారావు, కాటారం మాజీ జడ్పిటిసి దుర్గం మల్లయ్య, కాటారం మండల మాజీ ప్రెసిడెంట్ వసంత్ రెడ్డి, గ్రంథాలయ డైరెక్టర్ గుడిసె గట్టయ్య, బొల్లినేని బుచ్చమ రావు, అల్గం రాజేశం, తిరుమల్ల తిరుమల్ రావు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లతోపాటు 150 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.




## వాజ్‌పాయ్ సేవలు చిరస్మరణీయం

మంథని - ప్రభాతవార్త



బారతదేశ శ్రేయస్సుకోసం మాజీ ప్రధాని వాజ్‌పాయ్ చేసిన సేవలు చిరస్మరణీయమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. బుధవారం మాజీ ప్రధాని వాజ్‌పాయ్ వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం జీవితకాలం రాజకీయాలలో ఉన్నత విలువలను నెలకొలి ్పన మహనుభావుడని ఆయన అన్నారు. దేశ ఔనత్యాన్ని ఐక్యరాజ్య సమితిలో హిందిలో మాట్లాడి ప్రపంచానికి చాటాడన్నారు. అంతర్జాతీయంగా ఎన్ని ఒతు ్తడుల ఉన్నను ప్రోక్రాన్ అణుపరీక్షలు భారత్‌ను అణ్వాస్త్ర చేశంగా తీర్చిదిద్ది దేశాన్ని శక్తివంతంగా చేసిన ఘనత వాజ్‌పాయ్‌కు దక్కుతుందన్నారు. వాజ్‌పాయ్ జన్మదినోత్సవాన్ని సుపరిపాలన దినోత్సవంగా ప్రధాని మోదీ ప్రకటించాడన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కోకన్వీనర్ నాంపల్లి రమేశ్, జిల్లా అధికారప్రతినిధి పోతరవేణ క్రాంతికుమార్, నాయకులు కోరబోయిన మల్లికార్జున్‌తో పాటు నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ గ్రామ శాఖ కమిటీల నియామకం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం కట్టలింగంపేట గ్రామం కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ గ్రామ శాఖ అధ్యక్షులుగా తొత్తుల నాగరాజు, ఉపాధ్యక్షులుగా జంగిలి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా మిరుపల్ల కుంటయ్యను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు రామస్వామి, యువజన కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, సీనియర్ నాయకులు పులి సత్యం గౌడ్, బైరనేని అంజన్ రావు, ఆవారి రమేష్, ఎల్లా దశరథం, ఆవారి మనోహర్, ముద్దాల తిరుపతి, కోరుట్ల చంద్రయ్య, మారుపాక లక్ష్మణ్, మారుపాక పరుశ రాములు, ఏనుగుల పరుశ రాములు, నాగరాజు, నవీన్, ప్రసాద్, కిష్టయ్య, రాములు, లక్ష్మిరాజం హరీష్, సురేష్ తిరుపతి తదితరులున్నారు.

## ఎస్ఐగా ఎంపికైన అరుణ్‌కు సన్మానం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం ఎన్గల్ గ్రామానికి చెందిన జవ్వాజి అరుణ్ ఇటీవల ఎస్ఐ ఉద్యోగానికి ఎంపిక కాగా అరుణ్‌ను చందుర్తి మండల గౌడ సంఘం యూత్ అధ్యక్షులు మల్యాల రాజశేఖర్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా చందుర్తి మండల గౌడ సంఘం యూత్ అధ్యక్షుడు మల్యాల రాజశేఖర్ మాట్లాడుతూ గీత కార్మికుడి కుటుంబంలో జన్మించి ఎస్ఐ ఉద్యోగానికి ఎంపిక కావడం గర్వకారణమని అన్నారు. ఇంకా భవిష్యత్ కాలంలో ఉన్నత పదవులు అధిరోహించాలని అన్నారు. కార్య క్రమంలో పులి నారాయణ, మల్యాల ప్రశాంత్, వికృత సాయి, బైరగోని సిద్ధు, అభి, పులి ధరి, పల్లి ప్రశాంత్, పల్లి మధు, ఎదురుగట్ల గణేష్, మెరుపుల పవన్ తదితరులున్నారు

# ఏజెన్సీల ట్రావెల్స్‌పై ఏకకాలంలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

**విదేశాల్లో ఉద్యోగాల కోసం వెళ్లేవారు**
**నకిలీ ఏజెన్సీల ఆశ్రయించి మోసపోవద్దు**
**ప్రభుత్వ అనుమతి ఉన్న ఏజెన్సీల ద్వారానే సంప్రదించండి**
**నకిలీ వీసాలు ఇచ్చి విదేశాల్లో ఉద్యోగాల కోసం వెళ్లే వారిని మోసం చేస్తే పిడి యాక్ట్ నమోదు చేస్తాం**
**జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా వ్యాప్తంగా 15 ట్రావెల్స్,36 ఏజెన్సీలపై ఏకకాలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వివిధ ట్రావెల్స్ ఏజెన్సీలో ఉన్న 101 పాస్‌పోర్టులను సీజ్ చేయడం జరిగింది.300 డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.విదేశాల్లో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసే ఏజెన్సీలు, ట్రావెల్స్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు సంబంధిత ట్రావెల్స్,ఏజెన్సీలను సీజ్ చేయడంతో పాటు సంబంధిత వ్యక్తులపై పిడి యాక్టు నమోదు చేస్తామని జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ తెలిపారు.విదేశాల్లో ఉద్యోగాల కోసం వెళ్లేవారు నకిలి ఏజెంట్లను ఆశ్రయించి మోసపోవద్దని,నకిలి ఏజెంట్లను ఆశ్రయించి మోసపోవద్దని,నకిలి ఏజెంట్లు ఉద్యోగాలు ఇప్పిస్తామని ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు,లేకుండా మోసాలకు పాల్పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వ గుర్తింపు వున్న ఏజెంట్లను మాత్రమే ఆశ్రయించాలని సూచించారు.నిరుద్యోగ యువతి,యువకులు విదేశాల్లో ఉద్యోగ అవకాశం కోసం ప్రయత్నించే ముందు సంబంధిత ఏజెంట్లకు అనుమతి ఉందా లేదా అని తెలుసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.జగిత్యాల జిల్లా నుండి ఉపాధి నిమిత్తమై ఇతర దేశాలకు వెళ్లే నిరుద్యోగులకు పోలీస్ శాఖ వారు పలు సూచనలు జారీ చేశారు.గల్ఫ్ వెళ్లేవారు లైసెన్స్ కలిగి ఉండాలి. ఏజెన్సీల ద్వారా మాత్రమే ఆశ్రయించి వీసా పొందాలి.లైసెన్స్ ఏజెన్సీల ద్వారా మాత్రమే వీసాను పొందాలి.విదేశీ కంపెనీలు అభ్యర్ధులకు ఇచ్చిన వీసా/ఆఫర్ లేటర్ నందు ఉద్యోగ లక్షణములు,జీత భత్యములు మొదలగు విషయాలు పొందుపరచబడి ఉండును. అభ్యర్థులు వాటిని జాగ్రత్తగా చదువుకోవాలి. ఎక్కువ మొత్తంలో డబ్బులు ఎజెన్సీకి ఇవ్వకూడదు.పాస్‌పోర్డును అన్ అథరైజ్డ్ పర్సన్‌కు ఇవ్వకూడదు.ఎవరైనా మోసపోతే ఏజెన్సీలచే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి పోలీస్ వారి సహాయం పొందవచ్చును.అలాగే ప్రభుత్వ ఆమోదిత పొందిన ఏజెన్సీస్‌వారికి జిల్లాపోలీస్ శాఖ పలు సూచనలు చేసింది.నిబంధనలను అతిక్రమించి అభ్యర్థులను మోసం చేసే ఎజెన్సీల లైసెన్స్ రద్దు చేయడంతో పాటు వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుంది.

# సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యూకేషన్ కార్యకలాపాలు పకడ్బంధీగా చేపట్టాలి

**జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టీసిపేషన్ (ఎస్‌విఈఈపి) ప్రోగ్రామ్ కింద కార్యకలాపాలు పకడ్బంధీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రాబోయే ఎన్నికల సందర్భంగా సంబంధిత ఈఆర్‌ఓ ,ఎఈఆర్‌ఓస్,స్వీప్ ప్రోగ్రాంపై సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఓటర్ ఎన్‌రోల్‌మెంట్‌పై అవగాహన కల్పించాలని అదేవిధంగా ఓటు వేయడానికి మోటివేట్ చేయాలని,ఈవిఎంలపై ఎతికల్ ఓటింగ్‌పై అవగాహన కార్యక్రమాలు ప్రణాళిక బద్ధంగా చేపట్టాలన్నారు.02 ఎస్ఎస్ఆర్,21 నుండి స్టార్ట్ అవుతుందని అన్నారు.జిల్లాలో ఉన్న విద్యాసంస్థలతో ప్రత్యేక ఎలక్ట్రోరల్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని,ఓటరు ప్రాముఖ్యతపై విస్తృత ప్రచారం కల్పించాలని 01/10/2023 నాటికి యువత ఎవరైతే 18 సంవత్సరాలు నిండి ఉన్నారో వారికి ఓటు హక్కు కల్పించే విధంగా కాలేజి వారిగా లిస్టు ప్రిపేర్ చేసుకొని వారు చదువుకునే కాలేజిలోనే ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు.నూతన ఓటరు నమోదు అంశంలో లింగ నిష్పత్తి తక్కువ కాకుండా శ్రద్ద వహించి నూతన మహిళా ఓటర్ల నమోదు విస్త్రంగా జరిగేలా చూడాలని అన్నారు.ట్రాన్స్ జెండర్ వాటర్స్ పౌ దృష్టి పెట్టాలన్నారు.అర్హత గల ప్రతి ఒక్క ఓటరును ఎన్‌రోల్మెంట్ చేయాలన్నారు.ప్రజల్లోకి ఎన్నికల కమీషన్ సందేశం విస్త్రతంగా వెళ్లే విధంగా వినూత్న రీతిలో ప్రచారం చేయాలనిఇ అన్నారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో వినూత్న ఆలోచనలతో ఓటరు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ పేర్కొన్నారు.5కె రన్ పకడ్బంధీగా నిర్వహించాలని,ఇందులో పాల్గొనేందుకు సమీప గ్రామాల నుంచి యువత వచ్చే విధంగా ప్రోత్సహించాలని కలెక్టర్ పేర్కొన్నారు.రెండవ విడత ఓటర్ జాబితా సవరణలో భాగంగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల కంటే ముందు రాజకీయ పార్టీల ప్రతినిదులతో సమావేశం నిర్వహించాలని,రెండవ ఓటరు సవరణ షెడ్యూల్‌పై సమాచారం అందించాలని,ఆగస్టు 21న విడుదల చేస్తామని,సెప్టెంబర్ 19 లోపు అభ్యంతరాలు నూతన ఓటర్ల నమోదు ధరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత,కోరుట్ల ఆర్డీవో ఎస్ రాజేశ్వర్,నోడల్ ఆఫీసర్ లక్ష్మినారాయణ,కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ సంబంధిత అదికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఐఆర్ ప్రకటించి పే రివిజన్ కమిటీ నియమించాలి

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**
ఉద్యోగులు వేతన సవరణ కమీషన్ మరియు తాత్కాలిక బృతి త్వరలో ఇవ్వనున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి శాసనసభలో ప్రకటించడాన్ని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ స్వాగతిస్తున్నట్లు, ఆలస్యం చేయకుండా త్వరిగతిన ఐఆర్ ప్రకటించి, వెంటనే పే రివిజన్ కమిటీ నియమించాలని టీఆర్‌టీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కటకం రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం గంభీరావుపేట మండలంలో నిర్వహించిన సభ్యత్వ నమోదులో భాగంగా ఉపాధ్యాయులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతులు దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్నాయని న్యాయస్థానం ద్వారా ఉపాధ్యాయుల బదిలీ పదోన్నతులు పూర్తిచేయాలన్నారు. బదిలీ పదోన్నతి ఖాళీలలో 317 జీవో ద్వారా స్థానికతగా నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ పునరుద్ధరించి, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులు అమలుపరుస్తూ తక్షణం వారికి పాత పెన్షన్ ఉత్తర్వులు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర కృష్ణప్రసాద్‌గౌడ్, మండల శాఖ అధ్యక్షులు ముత్తయ్యగారి నాగరాజు, ప్రధాన కార్యదర్శి చిట్టెంపల్లి బాలకిషన్, జిల్లా కౌన్సిలర్ గంద్యాడపు శ్రీనివాస్‌లతో పాటు టీఆర్టీఎఫ్ నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## ఐకమత్యంగా ఉంటేనే రాజకీయంగా ఎదుగుతాం

**- మన హక్కులు సాధించుకోవాలంటే చట్టసభలోకి వెళ్ళాలి**

**- కొలిపాక శ్రీనివాస్**



**ఓదెల, ప్రభాత వార్త:**
ఐకమత్యంగా ఉంటేనే రాజకీయంగా ఎదుగుతామని పెద్దపల్లి 18వ కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్ తెలిపారు. ఓదెల మండల కేంద్రంలోని మారుతి ఫంక్షన్ హాల్ లో ముదిరాజ్ మండల సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన కొలిపాక నర్సయ్య వారి కుమారులు పెద్దపల్లి 18 వ వార్డు కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్, సంపత్, చిరంజీవి, జిల్లా డైరెక్టర్లు పాల్గొన్నారు. వారి ఆధ్వర్యంలో పోత్కపల్లి నుండి భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి ఓదెల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం మారుతి ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముదిరాజ్ సంఘం నాయకులు వారికి స్వాగతం పలికి గజమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ముదిరాజ్ సంఘ జిల్లా చైర్మన్ మాట్లాడుతూ... ముదిరాజ్ సంఘాలను సమాయత్తం చేయడం కోసం సాయ శక్తులకు కృషి చేస్తానని, ముదిరాజుల అభివృద్ధి కోసం తోడ్పడతామని తప్పకుండా ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఎదురైనా మా దృష్టికి తీసుకురావాలని, వారికి వెన్నంటి ఉండి ముదిరాజ్ సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. తెలంగాణ ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉద్యమకారుడు యువ నాయకుడు పెద్దపల్లి 18వ కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ.... రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉంటుందని, దీని ప్రకారం అసెంబ్లీలో కనీసం 40 సీట్లు అన్న మనవాళ్ళు ఉండాలని అందుకోసమే ముదిరాజులంతా ఏకతాటిపై వచ్చి మన ముదిరాజ్ కుల అభివృద్ధి తోడ్పడుతూ రాజకీయంగా ఎదగాలని అన్నారు. అదే విధంగా మొట్టమొదటిసారిగా పెద్దపల్లి నియోజకవర్గంలో ముదిరాజులం అందరం ఏకతాటిపై వస్తే ఎమ్మెల్యే సీటు మనదేనని అన్నారు. అదే విధంగా ముదిరాజు సోదరులకు ప్రతి గ్రామంలో మెజార్టీ కుటుంబాలు మనవేనని, వార్డు మెంబర్ కానుంచి మొదలుకొని జడ్‌పిటిసి వరకు మన అభ్యర్థులనే గెలపించుకునే ప్రయత్నం చేయాలని అదే విధంగా రాజకీయంగా మనల్ని అణగదొక్కోయాలని కొన్ని శక్తులు చూస్తున్నాయని మనం వార్డు మెంబర్ కు పోటి చేస్తే దానికి అపోజిషన్ గా మన ముదిరాజ్ ని తయారు చేసి మన మీద పోటి చేపిస్తారని, ముదిరాజులు దాన్ని ఎప్పుడూ నమ్మకూడదని, ఎందుకంటే దాని వెనుక అంతర్యం ఏమిటంటే మనకు మనకే ఫోటో పెట్టి వాళ్ళు నిలబెట్టిన అభ్యర్ధిని గెలిపించుకోవడం కోసం మనకు ఆలాంటి పరిస్థితులు తీసుకొస్తున్నారు. ముదిరాజ్ సోదరులు దీనిని గమనించి మన సోదరులు పోటి చేసిన కాడ మనవాళ్ళే ఓటుకి దిగేలా చేసి మనవేలు తోటే మన కన్నును పొడుస్తున్నారు. ఇది గమనించి అందరూ సంఘటితంగా ఉంటే అన్ని పదవులు మనకే దక్కుతాయని అన్నారు. దీన్ని గమనించాలన్న మనం చట్టసభల్లో ఉంటేనే మన హక్కులను సాధించుకోవచ్చని అదే విధంగా మనంపోటి చేసిన కాడ వేరే కులాల మద్ధతు తీసుకుని మన వారిని గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డైరెక్టర్లు రాయిళ్ళ రాజేశంతో పాటు ఇతర జిల్లా డైరెక్టర్, మండల సంఘం నాయకులు సేనవేని మొండయ్య, చొప్పరి రాజయ్య, కొలనూర్ తిరుపతి, ఓదెల గ్రామశాఖ అధ్యక్షుడు తుడి రాజయ్య, మంద కుమారస్వామి, నాంసానిపల్లి ఉప సర్పంచ్ ఇరవేణి రమేష్, ఇరవేషి శంకర్, ఇరవేణి సదానందం, కొమురయ్య, తుడి సమ్మయ్య, పెండం రాములు, మంద కొమురయ్య, పిట్టల రవి, పెండెం లక్ష్మణ్, మంద కృష్ణమూర్తి, వివిధ గ్రామాల సంఘం అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఈ నెల 20వ తేదిలోగా గృహ లక్ష్మి పథకం దరఖాస్తుల విచారణ పూర్తి చేసి అర్హుల జాబిత అందించాలి

**- పారదర్శకంగా విచారణ జరపాలి - జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** గృహలక్ష్మి దరఖాస్తులపై విచారణ పాదర్శకంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు అదేశించారు. బుధవారం సమీకృత కార్యాలయంలో గృహలక్ష్మి దరఖాస్తుల విచారణ, హరితహారం ప్లాంటేషన్, మొక్కల సంరక్షణపై అన్ని మండలాల తహశీల్దార్‌లు ఎంపిడివో ,మున్సిపల్ కమిషనర్ విచారణ బృందాల సభ్యులతో వీడియో కాన్ఫరెన్స్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హుల జాబిత రుపకల్పనలో పాటించాల్సిన నియమ నిబంధనలు ప్రకారం క్షేత్ర స్థాయిలో విచారణ జరపాలని అన్నారు. జిల్లాలో గృహలక్ష్మి దరఖాస్తులు మొత్తం 20375 వచ్చాయని మొదటి విడుతలో 6300 ఇండ్లను మంజూరు చేసిందన్నారు. స్థానికంగా ఉంటేనే అర్హులుగా ఎంపిగా చేయాలన్నారు. వితంతవు, మహిళలు మీద నే మంజురు అవుతుందని అన్నారు. దరఖాస్తులను గ్రామ మున్సిపాలిటి పరిధిలో వార్డులలో క్షుణంగా పరిశీలించేందుకు బృందాలుగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. లబ్ధిదారులకు అహార భద్రత కార్డ్ ఉండాలని చెప్పారు. ఇప్పటికే ఆర్సీసీ రూఫ్ ఇల్లు ఉన్నవారు జీవో 59 కింద లబ్ధి పొందిన వారు ప్రాసెస్‌లో ఉన్న అర్హుల కారని స్పష్టం చేశారని అన్నారు. దళిత బంధు, ఎంబిసి గ్రాంట్ పొందిన వారు మొదటి ప్రాధాన్యత జాబితలో ఎంపిక చేయవద్దని అన్నారు. ఈ నెల 20లోగా విచారణ పూర్తి చేయాలని అదేశించారు. ప్రకియా పారదర్శకంగా పొరపాట్లుకు మాల్ ప్రాక్టిస్‌కు తావు లేకుండా నిర్వహించాలని అన్నారు. గృహాలక్ష్మి పథకం అర్హులుగా



గుర్తించిన వారికి సంబంధించి ఫోటో గ్రాఫీ జియో కో అర్డినెట్స్ తీసుకోవాలని చెప్పారు. అర్హుల జాబితాలో ఇండ్లు లేని గుంట కూడా భూమి లేని కచ్చా గుడిసెలో నివసిస్తున్న అత్యంత పేదలను మాత్రమే మొదటి ప్రాధాన్యత కింద లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. అర్హుల జాబితాను గ్రామ సభలో ప్రదర్శించాలన్నారు. వెరిఫికేషన్ ప్రకియను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జెడ్పి సీఈవో సమన్వయంతో చేస్తారన్నారు. హరితహారం కింద జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను త్వరిగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ గంగయ్య, జిల్లా పరిషత్ సీఈవో గౌతం రెడ్డి, జిల్లా పంచాయితి అధికారి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసంక్రమిక వ్యాధుల నివారణపై చర్యలు

**- ఆరోగ్య సేవలపై క్షేత్ర స్థాయిలో పరిశీలన - జిల్లా వైద్యాధికారి పుప్పాల శ్రీధర్**

**పెగడపల్లి, ప్రభాతవార్త :** అసంక్రమిక వ్యాదులు రాకుండా చర్యలు తీసుకొని జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్యాధికారి పుప్పాల శ్రీధర్ అన్నారు. మండలోని ఆరవెల్లి గ్రామంలో ఆరోగ్య సేవలపై బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. ఈ సందర్భంగా బిపి, షుగర్ వ్యాదిగ్రస్తులతో మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత మందులు సక్రమంగా ఆంతున్నాయో తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోగాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వ్యాదిగ్రస్తులు ఆహారపు ఆలవాట్లు, వ్యాయామాల గుర్చి వివరించారు. గర్భవతుల నమోదు, పోషకార కిట్స్ పంపిణీ గూర్చి వైద్యసిబ్బందిని ఆడిగి తెలసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిడి జిల్లా కోఆర్డీనేటర్ మురళి, వైద్యాధికారి



నరేష్, పల్లె ధవఖాన వైద్యురాలు అనూష, సూపర్‌వైజర్లు శ్రీనివాస్, జయశీల, తార, సిబ్బంది బాస్కర్ తదితరులు ఉన్నారు.

## ప్రతి నియోజకవర్గ పరిధిలో స్వీప్ కార్యాచరణపై పక్కా ప్రణాళిక తయారుచేయాలి

**- రెండవ ఓటరు జాబితా సవరణపై విస్తృత ప్రచారం కల్పించాలి**
**- ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా పకడ్బంధీగా ప్రచారం చేయాలి**
**- ఆగస్టు 19న ఓటు ప్రాముఖ్యతపై అసెంబ్లీ నియోజకవర్గాలలో 5కె రన్ నిర్వహణ**
**- 100 శాతం పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగుల సహాయకంగా రూపొందించాలి**
**- అర్హులైన ప్రతి ఒక్కరికీ నూతన ఓటు హక్కు కల్పించాలి**
**- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా పకడ్బంధీగా ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసన సభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష, అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత, సంబంధిత అధికారులతో కలిసి సమీకృత కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. మన రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ, అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటింగ్ టర్న్ అవుట్ పెంపుకు తీసుకోవాల్సిన చర్యలు, నూతన ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితాలో లింగ నిష్పత్తి, జనాభా




నిష్పత్తి తదితర అంశాలపై రాష్ట్ర జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ జిల్లా కలెక్టర్‌లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ బిఎస్ లత, కోరుట్ల ఆర్డీవో ఎస్ రాజేశ్వర్, మెట్‌పల్లి ఆర్డీవో మధు, నోడల్ అదికారి లక్ష్మినారాయణ, సంబంధిత ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## వృద్ధులకు, వికలాంగులకు మొబైల్ వైద్య సేవలు

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**ధర్మపురి,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వృద్ధులకు, వికలాంగుల సౌకర్యం కోసం మొబైల్ వాహనాల ద్వారా వారు ఉన్నచోటకే వెళ్లి ఉచితంగా వైద్యసేవలు అందించడం జరుగుతుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ప్రభుత్వం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో బుధవారం వృద్దులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్లకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇట్టి వైద్య శిబిరానికి మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరయ్యారు. సందర్బంగా వైద్యసేవల వివరాలను రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అలాగే వృద్దులు వికలాంగులతో మాట్లాడారు. అలాగే వారికి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు లభిస్తున్నాయని అన్నారు. వృద్దులు, వికలాంగులు ఆసుపత్రికి రాలేని స్థితిలో ఉండే వారు ఉన్న చోటికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు వచ్చి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ప్రతిరోజు మొబైల్ వాహనాల ద్వారా సంచరిస్తూ వైద్య పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఆరు మూల ప్రాంతాల్లోని వృద్దులు వికలాంగులు వైద్య పరీక్షల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి ఉంటుందని, అలాంటి వారికి ఖర్చుతో పాటు, ప్రయాణించడం కూడా ఇబ్బందిగా మారుతుందన్నారు. అలాంటి వారిని దృష్టిలో పెట్టుకొని ఇట్టి కార్యక్రమం చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి నరేష్, రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి మంచాల కృష్ణ, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ, ఎంపిపి చిట్టిబాబు, జెడ్పిటిసి సభ్యురాలు అరుణ, ఎఎంసి చైర్మన్ రాజేష్, వైస్ చైర్మన్ సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి అండగా ఏఆర్ సిబ్బంది

**- చెక్కును అందజేస్తున్న జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** అనారోగ్యంతో మరణించిన ఏఅర్‌హెడ్ కానిస్టేబుల్ పదిలం సుధాకర్ కుటుంబానికి జిల్లా పోలీస్ శాఖ అండగా ఉంటుందని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో పదిలం సుధాకర్ కుటుంబానికి తోటి హెడ్ కానిస్టేబుల్స్ అర్ధిక సహాయంగా 1లక్ష80వేల రుపాలయ చెక్కును జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ చేతుల మీదుగా వారికి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ 1995 బ్యాచ్‌కి చెందిన ఆర్మ్‌డ్ రిజర్వ్ సిబ్బంది బాసటగా నిలిచి స్వచ్ఛందంగా అర్ధిక సహాయం అందజేయడం ఎంతో అభినందనీయం అన్నారు. పోలీస్ శాఖ నుండి రావల్సిన అన్ని రకాల లబ్ధి సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామని అన్నారు. ఆర్ఐ యాదగిరి, మధుకర్, రమేష్, అర్‌ఎస్ఐ కిరణ్, హెడ్ కానిస్టేబుల్ రవీందర్, స్వామి, మల్లేశం, రవీందర్, ప్రభాకర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా పకడ్బందీగా ప్రచారం చేయాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**- అర్హులైన ప్రతీ ఒక్కరికి నూతన ఓటు హక్కు కల్పించాలి**




**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా పకడ్బందీగా ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ కాన్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్‌రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసన సభకు జరుగబోయే సాధారణ ఎన్నికలపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ కాన్, అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్‌తో కలిసి సమీకృత కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. అనంతరం అధికారులతో కలెక్టర్ ముజమ్మిల్ కాన్ మాట్లాడారు. జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన ఓటర్లకు గుర్తింపు కార్డులు ముద్రించి అందించాలని అన్నారు. జిల్లాలో నూతనంగా నమోదైన ఓటర్లు, ముద్రించిన ఓటర్ల గుర్తింపు కార్డులు, పంపిణీ చేసిన కార్డులపై నివేదిక సమర్పించాలని అన్నారు. ఆగస్టు 19న ఓటు ప్రాముఖ్యతపై అసెంబ్లీ నియోజక వర్గాలలో 5కే రన్ నిర్వహణ ఉంటుందని తెలిపారు. రెండవ ఓటరు జాబితా సవరణ విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ప్రతి నియోజక వర్గంలో స్వీప్



కార్యాచరణపై పక్కా ప్రణాళిక తయారు చేయాలని చెప్పారు. వంద శాతం పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగులకు సహాయంగా రూపొందించాలని అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి నూతన ఓటు హక్కుల కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో మంథని ఆర్డీఓ హనుమ నాయక్, జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, కలెక్టరేట్ సి విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, సంబంధిత అధికారులున్నారు.